ప్రజాశక్తి

శుక్రవారం 1 ఆగస్టు 2025 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా





ఆర్‌టిసి స్థలాల పరిరక్షణకు

ఐక్య ఉద్యమాలు

- పౌర వేదిక రౌండ్‌టేబుల్ తీర్మానం
- 137 జిఒ రద్దుపై పోరాట కమిటీ ఏర్పాటు
- 6న విజయవాడ పాత బస్టాండ్ వద్ద మహాధర్నా

వార్తలు మెయిన్, టాబ్లాయిడ్ లోపలి పేజీల్లో



సమావేశంలో మాట్లాడుతున్న రాజేంద్రప్రసాద్

లోతట్టు ప్రాంతాల్లో అప్రమత్తం : కలెక్టర్

వార్త 2లో



జెండా ఊపి వాహనాలను ప్రారంభిస్తున్న డిజిపి హరీష్‌కుమార్ గుప్తా, చిత్రంలో సిపి ఎస్.వి.రాజశేఖరబాబు

టెక్నాలజీలో ఎన్‌టిఆర్ జిల్లాదే అగ్రస్థానం

డిజిపి హరీష్ కుమార్ గుప్తా

ప్రజాశక్తి - విజయవాడ : రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా గురువారం ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు ట్రాఫిక్ విభాగానికి 14 డ్రోన్ కెమెరాలను, 350 బ్యాటన్ లైట్లను, 720 కాకి క్యాప్‌లను అందజేశారు. అనంతరం 40 ట్రాఫిక్ పెట్రోలింగ్ మోటార్ వాహనాలను పచ్చ జెండా ఊపి ప్రారంబించారు. ఈ సందర్భంగా డిజిపి గుప్తా మాట్లాడుతూ ఎన్‌టిఆర్ పోలీసు కమిషనరేట్ సాంకేతిక పరిజ్ఞానంలో దేశానికే తలమానికంగా నిలిచిందన్నారు. స్మార్ట్‌గా వ్యవహరిస్తూ టెక్నాలజీని ఉపయోగించి విజయవాడ సిటీ ట్రాఫిక్‌ను, నేరాలను నియంత్రించడంలో చేస్తున్న కృషి అభినందనీయమని (మిగతా 2లో)


ఉధృతంగా ప్రవహిస్తున్న కృష్ణానది



కృష్ణమ్మ పరవళ్లు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ: ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణా నది పరవళ్లు తొక్కుతోంది. శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల ప్రాజెక్టులకు పూర్తిస్థాయిలో నీటిమట్టం చేరడంతో... మిగులు జలాలను దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో ప్రకాశం బ్యారేజీ జలకళను (మిగతా 2లో)





లోతట్టు ప్రాంతాల్లో అప్రమత్తం

కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : పులిచింతల నుంచి వరద నీరు నిలకడగా వస్తోందని, దీంతో ప్రకాశం బ్యారేజ్ అన్ని గేట్లు పైకిఎత్తి నీటిని కిందకు విడుదల చేస్తున్నామని, లోతట్టు ప్రాంతాలపై పూర్తి అప్రమత్తంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. కలెక్టర్ లక్ష్మీశ గురువారం అధికారులతో కలిసి ఇబ్రహీంపట్నం మండలంలో పర్యటించారు. చినలంక, పెద్ద లంక, ఫెర్రీ తదితర ప్రాంతాలను సందర్శించి.. వరద ఉధృతితో ఏర్పడిన పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్యారేజీకి ఎగువన, దిగువన ఉన్న ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశామన్నారు. రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్, పంచాయతీరాజ్, మునిసిపల్ తదితర శాఖల అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండేలా ఆదేశాలిచ్చామన్నారు. కష్ణానది పరీవాహక ప్రాంతాల ప్రజలు వాగులు, వంకలు, కాల్వలు వంటివి దాటే ప్రయత్నం చేయొద్దని సూచించారు. చేపల వేటకు వెళ్లడం, పశువులు, గొర్రెలు, మేకలు వంటివాటిని వదలడం చేయొద్దన్నారు. నది వైపు వెళ్లకుండా పిల్లలను కూడా జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. వరదకు సంబంధించి ప్రజల నుంచి సమస్యలను తెలుసుకునేందుకు, ఆ సమస్యల పరిష్కారానికి తక్షణం స్పందించి, క్షేత్రస్థాయిలో సమన్వయ శాఖల బందాలను అప్రమత్తం చేసేందుకు జిల్లా కలెక్టరేట్‌లో 91549 70454 నంబరుతో కంట్రోల్



రూమ్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఇది 24 గంటలూ పనిచేస్తుందని పేర్కొన్నారు. ఎస్డీఆర్ఎఫ్ బందాలు కూడా సిద్ధంగా ఉన్నాయన్నారు. వరద పరిస్థితిపై ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కలెక్టర్ వెంట విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, ఇబ్రహీంపట్నం తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు, కొండపల్లి మున్సిపల్ కమిషనర్ రమ్య కీర్తన తదితరులు ఉన్నారు.

పారిశుధ్య నిర్వహణపై శ్రద్ధ చూపండి

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలో పారిశుధ్య నిర్వహణపై శ్రద్ధ చూపాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌యం ఆదేశించారు. ఆయన గురువారం కృష్ణలంక, సామిల్ రోడ్డు, పోస్టాఫీస్ రోడ్డు, వెంకటరెడ్డి స్కూల్ రోడ్డు, కష్ణలంక సర్వీస్ రోడ్డులో పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కృష్ణలంకలో పారిశుధ్య నిర్వహణ చేస్తున్న కార్మికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ధ్యానచంద్ర మాట్లాడుతూ వ్యర్థాల సేకరణలో ఏమైనా ఇబ్బందులుంటే, వెంటనే తమ దష్టికి తీసుకురావాలన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో ఉన్నత స్థాయిని నిలబెట్టుకునేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

ఫొటోగ్రఫీ ఎంట్రీలకు గడువు పెంపు

ప్రజాశక్తి - విజయవాడ : ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం (ఆగస్టు 19) సందర్భంగా విశేష ప్రతిభకనబరిచిన ఫొటోగ్రాఫర్లకు జిల్లాస్థాయిలో పురస్కారాలు ప్రదానం చేసేందుకు నిర్వహిస్తున్న ఫొటోగ్రఫీ పోటీల ఎంట్రీల గడువును ఆగస్టు 2వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎంట్రీల గడువును జులై 31తో ముగిసిందని, అయితే ఫొటోగ్రాఫర్ల విజ్ఞప్తి మేరకు గడువు మరో రెండు రోజులు గడువు పొడిగించామని తెలిపారు. ఒరిజినల్ ఫొటోలతో ఎంట్రీలను విజయవాడ గోపాల్‌రెడ్డి రోడ్డులోని రాష్ట్ర ప్రభుత్వ అతిథి గహం ఆవరణంలో గల డీపీఆర్‌వో కార్యాలయంలో అందజేయాలని, ఇతర వివరాలకు 9121215373 నంబర్లో సంప్రదించాలని సూచించారు.

ర్యాంపుల పరిశీలన

ప్రజాశక్తి - విజయవాడ : ప్రత్యేక అవసరాలు కలిగిన వారి సౌకర్యార్థం అన్న క్యాంటీన్లో నిర్మిస్తున్న ర్యాంపులను విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర. గురువారం పరిశీలించారు. గాంధీనగర్ ధర్నా చౌక్ అన్న క్యాంటీన్ రాంపు నిర్మాణాన్ని ఆయన పరిశీలించారు. నగర పరిధిలో గల 11 అన్న క్యాంటీన్లలో కూడా ర్యాంపులు ఏర్పాటు చేశారని తెలిపారు.

పూడికతీత పనులు ప్రారంభం

ప్రజాశక్తి - నందిగామ : పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్‌లోని బాబు జగజీవన్ రామ్ బిల్డింగ్ వద్ద రూ.15 లక్షల వ్యయంతో చేపట్టిన కాల్వ పూడికతీత పనులను నందిగామ ఎంఎల్‌ఎ తంగిరాల సౌమ్య గురువారం ప్రారంభించారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, మున్సిపల్ కమిషనర్ లోవరాజు పాల్గొన్నారు.

చోరగుడి సేవలు అభినందనీయం

ఉద్యోగ విరమణ సభలో ఐఅండ్‌పిఆర్ అడిషనల్ డైరెక్టర్ స్వర్ణలత, జెడి కిరణ్‌కుమార్



చోరగుడి దంపతులను సత్కరిస్తున్న ఐఅండ్‌పిఆర్ అడిషనల్ డైరెక్టర్ ఎల్.స్వర్ణలత, జెడి పి.కిరణ్‌కుమార్ తదితరులు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడలోని రాష్ట్ర సమాచార కేంద్రం పబ్లిసిటీ అసిస్టెంట్ చోరగుడి జాక్సన్ బాబు గురువారం ఉద్యోగ విరమణ చేశారు. ఆయన వీడ్కోలు సమావేశాన్ని రాష్ట్ర సమచార, పౌర సంబంధాల కమిషనర్ కార్యాలయంలో నిర్వహించారు. 30 ఏళ్లుగా ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తూ తనదైన శైలిలో సేవలందించిన జాక్సన్ బాబుకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సమచార, పౌర సంబంధాల శాఖ అడిషనల్ డైరెక్టర్ ఎల్.స్వర్ణలత, జాయింట్ డైరెక్టర్ పి.కిరణ్ కుమార్, ఇతర అధికారులు, సిబ్బంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్వర్ణలత మాట్లాడుతూ జాక్సన్ బాబు ఉద్యోగ రీత్యా ఎన్నో రోజులు కుటుంబానికి దూరంగా ఉండాల్సి వచ్చినా సంయమనం కోల్పోకుండా బాధ్యతలు నిర్వర్తించారని కొనియాడారు. పి.కిరణ్ కుమార్ మాట్లాడుతూ జాక్సన్ బాబు అందించిన సేవలు అభినందనీయమైనవన్నారు. టెక్నాలజీ పూర్తిగా అందుబాటులోని రోజుల్లో ప్రభుత్వం తమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి పబ్లిసిటీ అసిస్టెంట్లను విరివిగా ఉపయోగించుకునేదని, అటువంటి సందర్భాల్లో సమయంతో సంబంధం లేకుండా పనిచేయాల్సి వచ్చేదని, అయినా ఎంతో ఓర్పుగా బాధ్యతలు నిర్వర్తించేవారని అన్నారు. పుష్కరాలు, వరదలు వంటి అనేక సందర్భాల్లో కలిసి పనిచేశామని గుర్తుచేసుకున్నారు. రాష్ట్ర సమాచార కేంద్రం విజయవాడ సహాయ సంచాలకులు ఎం.భాస్కర్ నారాయణ మాట్లాడుతూ నాలుగేళ్లపాటు తానూ, జాక్సన్ బాబు కలిసి పని చేశామని, తన పనిని ఎంతో ఓర్పుగా నిర్వర్తిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమచార, పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ పూర్ణచంద్రరావు, అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటరామరాజు గౌడ్, నారాయణ రెడ్డి, అకౌంట్స్ ఆఫీసర్ సుదర్శన్, ఎన్‌టిఆర్ జిల్లా సమచార శాఖ డిఐపిఆర్‌ఓ రమణ, డిపిఆర్‌ఓ మోహన్, డివిజనల్ పిఆర్‌ఓ రవి, ఎవిఎస్ ప్రసాద్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

టెక్నాలజీలో ఎన్‌టిఆర్ జిల్లాదే అగ్రస్థానం

అన్నారు. డ్రోన్ల వినియోగంలో ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనరేట్ రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉందన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నారన్నారు. ట్రాఫిక్ నియంత్రణలో అస్త్రం టూల్ ఉపయోగించడం ద్వారా మంచి ఫలితాలు వచ్చాయన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు మాట్లాడుతూ పోలీసు కమిషనరేట్‌కు ప్రభుత్వం, దాతల సహకారంతో పలు సాంకేతిక పరమైన పరికరాలను కొనుగోలు చేశామన్నారు. ఇప్పటికే ప్రతి లా అండ్ ఆర్డర్ పోలీసుస్టేషన్‌కు ఒక డ్రోన్ చొప్పున అందించామన్నారు. అనంతరం సాంకేతిక పరిజ్ఞానం మెరుగుదలకు సహకరించిన దాతలను దుశ్శాలువ, మెమెంటోలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో డిసిపిలు కె.జి.వి.సరిత, తిరుమలేశ్వర రెడ్డి, కె.ఎం.మహేశ్వరరాజు, ఏ.బి.టి.ఎస్.ఉదయరాణి, ట్రాఫిక్ ఎడిసిపి ఎ.వి.ఎల్.ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణమ్మ పరవళ్లు...

సంతరించుకుంది. బ్యారేజీ వద్ద 12 అడుగుల నీటిమట్టం కొనసాగుతుండగా పులిచింతల నుంచి ప్రకాశం బ్యారేజీకి 2 లక్షల 54 వేల 128 క్యూసెక్కుల వరద నీటి ప్రవాహం కొనసాగుతోంది. దీంతో ఇరిగేషన్ అధికారులు బ్యారేజీ 70 గేట్లలో 35 గేట్లను ఐదు అడుగులు, 35 గేట్లను ఆరుడుగుల మేర పైకెత్తి 2 లక్షల 37 వేల 125 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. కృష్ణా తూర్పు ప్రధాన కాల్వకు 10,281 క్యూసెక్కులు, కృష్ణా పశ్చిమ ప్రధాన కాల్వకు 6,522 క్యూసెక్కులు, గుంటూరు ఛానల్‌కు 200 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. మొత్తం 17,003 క్యూసెక్కుల వరద నీటిని కాల్వలకు వదులుతున్నారు. కష్ణానదికి వరద నీటి ప్రవాహం భారీగా కొనసాగుతున్న నేపథ్యంలో నదీకరకట్టతోపాటు, లోతట్టు, లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం నిరంతరం హెచ్చరికలు జారీ చేస్తోంది. మరో రెండు రోజులపాటు బ్యారేజీకి వరద ప్రవాహం కొనసాగే అవకాశం ఉందని ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారు.

పారదర్శకంగా పౌర సరఫరాల సేవలు : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : జిల్లాలో అత్యంత పారదర్శకంగా పౌర సరఫరాల శాఖ ద్వారా సేవలందిస్తున్నామని, ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా నిరాటంకంగా సరుకుల పంపిణీ జరుగుతోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. గురువారం జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇగ్నైట్ సెల్‌ను కలెక్టర్ లక్ష్మీశ సందర్శించారు. ప్రతి నెలా ఒకటి నుంచి 15వ తేదీ వరకు రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీ, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా అందుతున్న రైస్ కార్డుల సేవలు, కార్డుదారులకు అందిస్తున్న సార్టెక్స్ ఫోర్టిఫైడ్ బియ్యం, బియ్యం నాణ్యతా పరీక్ష ప్రక్రియ తదితరాలతో కూడిన పోస్టర్లను, కరపత్రాలను పరిశీలించారు. ఈకార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి ఎ.పాపారావు తదితరులు పాల్గొన్నారు.



పోలీసు సిబ్బందికి ఆత్మీయ వీడ్కోలు

ప్రజాశక్తి - విజయవాడ : ఉద్యోగ విరమణ పొందిన పోలీసు అధికారులు, సిబ్బందికి గురువారం ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉద్యోగ విరమణ చేసిన 6 మంది పోలీస్ అధికారులను నగరంలోని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో డిసిపి (అడ్మిన్) కె.జి.వి.సరిత శాలువాలతో సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. వారి సేవలను అభినందించారు. ఉద్యోగ విరమణ పొందిన వారిలో సిసిఆర్‌బి ఎస్‌ఐ వై.నాగరాజు, మహిళా పిఎస్ ఎఎస్‌ఐ ఎం.జిఅబ్బాస్, సిఎఆర్ రిజర్వు ఎఎస్‌ఐ వై.సాయిబాబు, పటమట కానిస్టేబుల్ పి.రమేష్, హోంగార్డు ఎస్.వెంకటరావు, మహిళా హోంగార్డు బి.దుర్గాదేవి ఉన్నారు. ఈ కార్యక్రమంలో క్రైమ్ డిసిపి కె.తిరుమలేశ్వర రెడ్డి, ఎఓ సునీత, ఆర్‌ఐ సురేష్ రెడ్డి, ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

కోచ్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - విజయవాడ : నగర పరిధిలోని ఇండోర్ స్టేడియాలు, స్విమ్మింగ్ పూళ్లు, జిమ్‌లలో విఎంసి ద్వారా నియమితులైన కోచ్లనే ఉంచాలని విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌యం అధికారులను ఆదేశించారు. బ్యాడ్మింటన్ కోచ్‌లు, లైఫ్ గార్డులు, జిమ్ కోచ్‌లను తాత్కాలిక పద్ధతిపై నియమించుకోవాలని పేర్కొన్నారు. విఎంసి పరిధిలోని స్పోర్ట్స్ విభాగంలో ఇద్దరు బ్యాడ్మింటన్ కోచ్‌లు, ముగ్గురు లైఫ్ గార్డులు, ఒక జిమ్ కోచ్ అవసరమైనందున అర్హతకల నిరుద్యోగుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థులు తమ బయోడేటాను దండమూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియం, బందర్ రోడ్డులో గల స్పోర్ట్స్ విభాగంలో ఆగస్టు 12వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు అందజేయాలని కోరారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఆర్‌డిఒ

ప్రజాశక్తి - నందిగామ: ఎగువ ప్రాజెక్టుల నుండి భారీగా వస్తున్న కష్ణా నదీ వరద ప్రవాహన్ని నందిగామ ఆర్డిఓ బాలకృష్ణ గురువారం పరిశీలించారు. చందర్లపాడు మండలం ఉస్తేపల్లి, కాసరబాద గ్రామాల్లో ఆయన పర్యటించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నది పరీవాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నందిగామ ఎంఎల్‌ఎ తంగిరాల సౌమ్య సూచించారు.

దోమల నివారణకు ఫాగింగ్

ప్రజాశక్తి - విస్సన్నపేట: స్థానిక సత్తుపల్లి రోడ్డులో ఇండియన్ పెట్రోల్ బంకు వద్ద నుండి దోమల నివారణకు దోమల మందును గురువారం ఫాగింగ్ చేశారు. విస్సన్నపేట వైద్య అధికారి డాక్టర్ కే శ్రీనివాసరావు, విసన్నపేట గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదు

- వైసిపి మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వరుదు కళ్యాణి

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని వైఎస్ఆర్సిపి మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వరుదు కళ్యాణి ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం మచిలీపట్నం సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలు మేకల సత్యవతిని పరామర్శించారు. ఈ సందర్భంగా కళ్యాణి పత్రికలతో మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర తన అనుచరులతో స్వయంగా ఆడపిల్ల జీవితానికి ముడిపడిన విషయంలో న్యాయం చేయకుండా నీకు ఎంత డబ్బులు కావాలని సెటిల్మెంట్లకు దిగడం దారుణం అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గరనుంచి మహిళలపై అరాచకాలు పెరిగిపోతున్నాయన్నారు. యువతి తల్లిదండ్రుల కోరిక మేరకు ప్రేమించుకున్న యువతీ యువకులకు పెళ్లి చేసి న్యాయం చేయాలని వైఎస్ఆర్ డిమాండ్ చేస్తున్నామన్నారు. కృష్ణాజిల్లా పరిషత్ చైర్పర్సన్ ఉప్పాల హారిక, మాజీ మేయర్ మోక వెంకటేశ్వరమ్మ, మచిలీపట్నం నియోజకవర్గ సమన్వయకర్త పేర్ని కిట్టు, విజయవాడ మున్సిపల్ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, మచిలీపట్నం నగరపాలక సంస్థ కౌన్సిల్ సభ్యులు, నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జనసేన నాయకుల పరామర్శ

మచిలీపట్నంలో చోటు చేసుకున్న టీడీపీ నేత కొడుకు ప్రేమ వ్యవహారంపై జనసేన నేతలు గురువారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. స్థానిక జనసేన నేతలు కొట్టే వెంకట్రావు, శయన శివ ఇతర నాయకులు యువతీ తల్లిదండ్రులను కలిసి అండగా ఉంటామని



ధైర్యం చెప్పారు. ఇప్పటికైనా బాధిత యువతికి టీడీపీ నేత కుమారుడితో వివాహం చేసి తప్పును సరిదిద్దుకోవాలని జనసేన నేతలు హెచ్చరించారు.

కుటుంబం పరువు తీస్తున్నారు

యువకుడి తండ్రి, టిడిపి నాయకులు పల్లపాటి సుబ్రహ్మణ్యం

సామరస్యంగా నాలుగు గోడల మధ్య కూర్చుని మాట్లాడుకోవాల్సిన విషయాన్ని బజారుకు లాగి తమ కుటుంబం పరువు తీస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకుడు పల్లపాటి సుబ్రహ్మణ్యం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం తన నివాసంలో భార్యతో కలిసి పాత్రికేయులతో మాట్లాడారు. రాజకీయంగా తన ఎదుగుదలను చూసి ఓర్వలేక వైసిపి నాయకులు పేర్ని నాని ఆయన కుమారుడు కృష్ణమూర్తి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారన్నారు. అయితే మీ అబ్బాయికి ఆ అమ్మాయిని ఇచ్చి పెళ్లి చేస్తారా అని పాత్రికేయులు ప్రశ్నించగా మా బతుకులను అల్లరి పాలు చేసిన తర్వాత నా కొడుకు ఆ అమ్మాయితో ఎలా కాపురం చేయగలుగుతాడని ఎదురు ప్రశ్నించారు.



చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో ఎంఎల్ఎ బుద్ధప్రసాద్

సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ : నియోజకవర్గ పరిధిలోని 67 మంది లబ్ధిదారులకు రూ 45 లక్షల 54 వేల 594 సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ పంపిణీ చేశారు. ఎమ్మెల్యే కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు నియోజకవర్గంలో 454 మందికి రూ3,25,08,045 లు అందజేసినట్లు తెలిపారు.

అధ్యాపక వృత్తికి వన్నెతెచ్చిన అట్లూరి

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : దక్షిణ భారతదేశంలో మొట్టమొదటి ఇంగ్లీష్ డిగ్రీ కాలేజ్ అయిన నోబుల్ కళాశాలలో 46 సంవత్సరాలు కామర్స్ అధ్యాపకులుగా కొన్ని వేల మందికి విద్యా బోధన చేసిన స్వర్గీయ అట్లూరి సత్యనారాయణ ప్రసాద్ అధ్యాపక వృత్తికి వన్నె తెచ్చారని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎల్.ఎస్.ఎస్. వి.డి. హనుమంతరావు అన్నారు. గురువారం మచిలీపట్నంలో ఆయన శిష్యుడిగా దశ దిన కార్యక్రమంలో పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. తన జీతంలోనే పేద విద్యార్థులకు ఫీజులు చెల్లించి చదివించిన మహనీయుడు అట్లూరి సత్యనారాయణ ప్రసాద్ అని, విద్యారంగంలో ఆయన పేరు చిర స్థాయిగా ఉంటుందని అన్నారు. అవనిగడ్డ మాజీ శాసనసభ్యులు సింహాద్రి రమేష్, న్యాయవాది లంకిశెట్టి బాలాజీ, ఎల్ఐసి రిటైర్డ్ మేనేజర్ జాస్తి ప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, వేమూరి ఈశ్వర్ నడుకుదిటి అర్జున జనసేన పార్టీ నాయకులు చిలంకుర్తి పద్వి ప్రసన్న, సిటీ కేబుల్ గోవింద్ పాల్గొని అట్లూరి కి ఘనంగా నివాళులర్పించారు.

తుమ్మలపల్లి బాపయ్యకు నివాళి

ప్రజాశక్తి-గన్నవరం : తనతోపాటు ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి వారి ఉన్నతికి కారణమైన రిటైర్డ్ లెక్చరర్ తుమ్మలపల్లి బాపయ్య విద్యార్థులకు రోల్ మోడల్ అని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కొనియాడారు. తుమ్మలపల్లి బాపయ్య సంస్మరణ కార్యక్రమం ఫన్ టైం క్లబ్ లో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన యార్లగడ్డ వెంకట్రావ్ రిటైర్డ్ అధ్యాపకులు తుమ్మలపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ రసాయనశాస్త్రాన్ని చాలా చక్కగా అర్థమయ్యే రీతిలో బోధించేవారు అని గుర్తు చేసుకున్నారు. విద్యార్థుల సందేహాలను విడమర్చి చెప్పే వారని ఆయన బోధన వల్ల విద్యార్థులకు రసాయన శాస్త్రం అంటే ఆసక్తి కలిగేదని చెప్పారు. విద్యార్థుల మనసులో బాపయ్య చిరస్థాయిగా ఉండి పోతారన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి మచిలీపట్నంరూరల్ : ఎస్టీలకు ఆధార్ కార్డులు లేకపోవడం వల్ల పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మచిలీపట్నం అధ్యక్షుడు, జి. కిషోర్ కుమార్, కార్యదర్శి, అసీం బేగ్ లు ఆవేదన వ్యక్తం చేశారు. మచిలీపట్నం నారాయణపురం, రైలు పేట ఎస్టీ కాలనీలలోని పాఠశాలల్లో విద్యార్థులకు గురువారం పలకలు, ప్యాడ్లు, నోట్ బుక్స్, పెన్నులు, ఎలైజర్లు, రెండు వాటర్ క్యాన్లు,కేకులు, బిస్కెట్లు అందజేశారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యుడు వెంకటేశ్వరరావు మనుమరాలు హిమాంషి పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి, ఎం . ఫణి ధూర్జటి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఎస్టీల ఆధార్ కార్డుల సమస్య తమ



దృష్టిలోకి వచ్చిందని దీనిపై ప్రత్యేక ఆధార్ కేంద్రం ఏర్పాటు చేస్తున్నామన్నారు.మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ జాయింట్ సెక్రెటరీ పి.వి. ఫణికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి, జి కిషోర్ కుమార్ అధ్యక్షత వహించగా జిల్లా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కో చైర్మన్, ముదిగొండ శాస్త్రి, వడ్డీ చిరంజీవి కుమార్, కుంభ రవి కిరణ్, సురేష్ బాబు, వి. వెంకటేశ్వరరావు మాట్లాడారు.

ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు అవగాహన

ప్రజాశక్తి - గుడివాడ : ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ గుడివాడ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఏలూరురోడ్‌లోని కరెంట్ ఆఫీస్ వద్ద ట్రాఫిక్ ఏఎస్ఐ భాగవతి, క్లబ్ సభ్యులు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రూల్స్ స్టిక్కర్‌లు వాహనాలకు అంటించి గులాబీ పువ్వు అందజేశారు. వేగం కన్నా ప్రాణం మిన్న అని, సీట్ బెల్ట్, హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని, డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్‌ఫోన్ మాట్లాడవద్దని, మద్యం త్రాగి డ్రైవ్ చేయవద్దని, మైనార్టీలకు వాహనాలు ఇవ్వరాదని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు, క్లబ్ అధ్యక్షుడు కోన రామారావు, కార్యదర్శి దిమ్మిటి శ్రీనివాసరావు, తమ్మినేని రామ్మోహన్ పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న సిఐ రామారావు

గంజాయి స్వాధీనం

- తొమ్మిది మంది నిందితుల అరెస్టు

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరులో వివిధ ప్రదేశాల్లో సిబ్బందితో దాడిచేసి గంజాయి రవాణా, నిలువ ఉంచుకున్న, అమ్మకంలో పాల్గొంటున్న తొమ్మిది మందిని అరెస్టుచేసి గురువారం కోర్టులో హాజరుపరచినట్టు ఉయ్యూరు సీఐ టీవీవీ రామారావు తెలిపారు. పట్టణంలో గంజాయి విక్రయ, రవాణా పై అందిన సమాచారం మేర దాడులుచేసి పొడిలపు జగదీశ్ కుమార్, కొలసాని వెంకటసాయి, సానక నరేంద్ర, గుడిమెట్ల ప్రవీణ్ కుమార్, మిక్కిలి కుమార్ సంజయ్, దున్నాల మనోజ్, మహ్మద్ అహ్మద్ బాషా, ఓరుగంటి గోపయ్యస్వామి, సయ్యద్ మునీర్ ను అరెస్టుచేసి కోర్టులో హాజరుపరిచినట్టు తెలిపారు. అరెస్టు అయిన ముద్దాయిల నుండి సేకరించిన సమాచారం మేర గంజాయి సంబంధిత అంశాల్లో సంబంధాలు కలిగి ఉన్న అనేకమంది ఉయ్యూరు, చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న యువకుల సమాచారం సేకరించామని ప్రస్తుతం వారిపై నిఘా ఉంచామని తదుపరి ఆపరేషన్లో వారిని కూడా అరెస్టుచేసి గంజాయి రహిత ఉయ్యూరు లక్ష్యంగా పనిచేస్తున్నా మన్నారు. తల్లిదండ్రులనిఘా, పర్యవేక్షణ లేకపోవడంతో ఎక్కువ మంది యవత చెడుదారి పట్టడానికి దోహదం చేస్తున్నట్టు విచాణలో తేలిందన్నారు. పిల్లల అలవాట్లు, ప్రవర్తనశైలి, దైనందిన కార్యకలాపాలపై తలితండ్రులు నియంత్రణ కలిగి ఉండాలని హితవు పలికారు.

పోలీసులను ఆశ్రయించిన ప్రేమ జంట

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ఆరో వార్డుకు చెందిన చింతలపూడి నాగవర్ధన్ బాపట్ల జిల్లా రేపల్లె ఏడవ వార్డుకు చెందిన తోట సాయి మౌనికలు గత కొంతకాలంగా ప్రేమించుకున్నారు. వీరి ప్రేమకు సాయి మౌనిక తల్లిదం డ్రులు అభ్యంతరం చెప్పడంతో గురువారం ఉదయం నాంచారమ్మ అమ్మవారి ఆలయంలో వివాహం చేసుకొని అవనిగడ్డ పోలీస్ స్టేషన్కు వచ్చి పోలీసులను ఆశ్రయించారు. దీనితో ఎస్సై శ్రీనివాస్ సాయి మౌనిక తల్లిదండ్రులకు నాగవర్ధన్ తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో మౌనిక తల్లిదండ్రులు స్పందించక పోవడంతో నాగవర్ధన్ తల్లిదండ్రులకు ప్రేమ జంటను తగిన పూచికత్తులు ఆధారంతో అప్పగించి వారి ఇంటికి పంపించారు.

దమ్ము ట్రాక్టర్ల యజమానులు జాగ్రత్తలు పాటించాలి : ఎస్ఐ

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు, అవనిగడ్డ ప్రధాన రహదారితో పాటు పలు రహదారుల మీద దమ్ము ట్రాక్టర్లు పట్టీలు, రింగులు లేకుండా తిరగడం వల్ల రహదారులు పాడైపోతున్నాయని రైతులు, ట్రాక్టర్ల యజమానులు తగిన చర్యలు జాగ్రత్త చర్యలు తీసుకో వాలని కోడూరు ఎస్సై కె చాణిక్య అన్నారు. గురువారం నాడు కోడూరు మండల పరిధిలోని వి.కొత్తపాలెం వద్ద రైతులతో దమ్ము పట్టీలు రింగులు లేకుండా రోడ్డు మీద రావడం వల్ల జరిగే అనర్థాల గురించి ఆయన ప్రజలకు వివరించారు. తప్పనిసరిగా ట్రాక్టర్ యజమానులు వారి దమ్ము ట్రాక్టర్లకు రోడ్డు మీదకు వచ్చేటప్పుడు రింగులు, పట్టీలు పెట్టుకుని మాత్రం రావాలని, ఇప్పటికే కోడూరు మండలంలోని జయపురం, వి కొత్తపాలెం, కృష్ణపురం గ్రామాల వద్ద ప్రతిరోజు పోలీస్ సిబ్బందితో నిఘా ఏర్పాటు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్సై సిహెచ్ దివ్య ప్రకాష్, స్టేషన్స్ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఐ చాణిక్య

ప్రజలకు మెరుగైన సేవలందించాలి : ఎస్పి

ప్రజాశక్తి- కలక్టరేట్ (కృష్ణా) : ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పోలీస్ శాఖ, బ్యాంకులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు సూచించారు. జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయ సమావేశ హాలులో జిల్లాలోని వివిధ బ్యాంకుల అధికారులతో సెక్యూరిటీ పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సూచన ప్రకారం ప్రతి బ్యాంకు, ఏటీఎంల వద్ద నిర్దేశించిన భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. బ్యాంకు విధుల్లో నూతనంగా నియమించుకునే తాత్కాలిక, ఔట్సోర్సింగ్ పద్ధతి సిబ్బందికి ముందస్తు పోలీస్ వెరిఫికేషన్ తప్పనిసరి చేయాలని సూచించారు. అన్ని ఏటీఎంల వద్ద మంచి విజువలైజేషన్తో కూడిన సీసీ కెమెరాలు అమర్చాలని, వాటి పనితీరును పూర్తిస్థాయిలో పర్యవేక్షించాలన్నారు. రాత్రి సమయాల్లో ఏటీఎం ప్రాంగణాల్లో చక్కటి వెలుతురుతో ఉండేలా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వి.వి నాయుడు , డిఎస్పీలు సిహెచ్ రాజా , శ్రీనివాసరావు , ధీరజ్ నీల్ , విద్య శ్రీ పాల్గొన్నారు.

ఎస్ఐకు అభినందనలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ఎస్సై కే శ్రీనివాసరావుకు 33వ ఆన్ షోర్ సెక్యూరిటీ కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో డిజిపి చేతుల మీదుగా ప్రతిష్టాత్మకమైన ఉత్తమ పనితీరు అవార్డు పొందడం పట్ల వైసీపీ యువనేత బడే గౌతం అభినందనలు తెలిపారు. గురువారం ఆయన అవనిగడ్డలో విలేకరులతో మాట్లాడుతూ ఈ అవార్డును ఎస్సై శ్రీనివాసరావు పొందడం ఆయన సేవలకు గుర్తింపు అని అన్నారు.

వాహనాల తనిఖీ

ప్రజాశక్తి-పామర్రు : వాహన పత్రాలు, లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని పామర్రు ఎస్సై వి. రాజేంద్రప్రసాద్ తెలిపారు. గురువారం స్థానిక నాలుగు రోడ్ల సెంటర్లో వాహనాలు తనిఖీ చేశారు. మైనర్లు వాహనాలు నడపరాదని వాహన రిజిస్ట్రేషన్ పత్రాలు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని వాహనదారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా సరియైన పత్రాలు లైసెన్సులు లేని వారికి ఆయన జరిమానా విధించారు.

గణిత ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావుకు సన్మానం

ప్రజాశక్తి-విజయవాడసిటీ : నిర్దిష్ట ప్రణాళికతో విద్యార్థులకు విద్యా బోధన చేస్తూ నిబద్ధతకు మారుపేరుగా ఎస్‌కెపివి హిందూ



హైస్కూల్స్ గణిత శాస్త్ర ఉపాధ్యాయులు ఉమ్మడిశెట్టి వెంకటేశ్వరరావు నిలిచారని హైస్కూల్ కమిటీ కార్యదర్శి కెవిఎల్‌వి మోహన్ రావు కొనియాడారు. 36 సంవత్సరాలుగా గణిత శాస్త్ర ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహించిన ఉమ్మడిశెట్టి వెంకటేశ్వరరావు ఉద్యోగ విరమణ కార్యక్రమం హిందూ హైస్కూల్ ఆవరణలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులు అన్నం రామకృష్ణారావు, కేబీఎన్ కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ తూనికుంట్ల శ్రీనివాస్, వి.నారాయణ రావు, కేబీఎన్ కళాశాల ఎగ్జిక్యూటివ్ అధికారి ఎన్. శ్రీనివాసరావు, హిందూ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు కంచర్ల శ్రీనివాసరావు, అసిస్టెంట్ ప్రధానోపాధ్యాయుడు ఎస్. భరత్ కుమార్ పాల్గొన్నారు.

వేద పాఠశాల సందర్శన

ప్రజాశక్తి-విజయవాడ సిటీ : పోరంకిలో ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర వేద విద్యాలయంను దుర్గగుడి ఇఒ శీనానాయక్ గురువారం



సందర్శించారు. విద్యార్థులకు పాఠాలు అర్థం అవుతున్నాయా, గురువులు బోధించిన పాఠాల వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు పట్టీ పరిశీలించారు. విద్యార్థులను చూడటానికి వచ్చిన తల్లిదండ్రులతో మాట్లాడి సౌకర్యాలు గురించి తెలుసుకున్నారు. విద్యార్థులకు కావలసిన పుస్తకాలు, సౌకర్యాలు తక్షణమే ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. వేద పాఠశాల ఆవరణంలో వాటర్ ప్లాంట్, మరుగుదొడ్లు, పరిశుభ్రత వంటి చర్యలకు ఈవో ఆదేశించారు.

నోటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

దంత వైద్యులు సోనియా దత్త

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: నోటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా అవసరం అని పబ్లిక్ హెల్త్ డెంటల్ ప్రొఫెసర్ డాక్టర్ సోనియా దత్త అన్నారు. నగరంలోని ఓ హోటల్లో దంత సంరక్షణపై అవగాహనా సదస్సు డాబర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ వయసు పెరిగే కొద్దీ మన అవసరాలు మారతాయని, అన్నారు. ముఖ్యంగా దంత సంరక్షణపై చాలా మంది శ్రద్ధ చూపారని ఆరోగ్యంలో దంతాలు చాలా ప్రముఖమైనవి అన్నారు. ప్రతి రోజూ దంతాలను శుభ్రం చేసుకోవాలని అన్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలకు దంతాలను శుభ్రం చేసుకోవడం నేర్పాలని అన్నారు. వయసు పెరిగే కొద్దీ మన చిగుళ్ళ తగ్గిపోయి దంతాల వేర్లు బయటపడి సున్నితత్వాన్ని పెంచుతాయని అన్నారు. ముఖ్యంగా డాబర్ పేస్ట్ వయసు పెరిగే కొద్ది నోటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహజమైన సహకారం అందిస్తుందన్నారు.

సిఎం సహాయ నిధి పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని మల్కాపురం గ్రామానికి చెందిన దమ్మాలపాటి మధుసూదన్‌రావు కిడ్నీ వ్యాధితో బాధపడుతుండగా సిఎం సహాయ నిధి నుండి మంజూరైన లక్ష రూపాయల ఎల్‌ఒసిని ఎమ్మెల్యే రాజగోపాల్ గురువారం ఎమ్మెల్యే కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో గంగవరపు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కబేళాలోనే జంతు వధ చేయాలి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని మాంసం విక్రయదారులతో మునిసిపల్ కమిషనర్ కృష్ణారావు గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. పట్టణంలో కబేళాను వాడుకలోకి తీసుకురావడం జరుగుతుందని, ప్రతిఒక్క వ్యాపారి కబేళా నందు మాత్రమే జంతువధ చేయాలని, షాపుల వద్ద, ఇతర ప్రాంతాల్లో జంతువధ చేయకూడదని తెలిపారు. వెటర్నరీ వైద్యుల ధ్రువీకరణ పొంది ముద్ర ఉన్న వాటి మాంసం మాత్రమే విక్రయించాలని తెలిపారు. కొనుగోలుదారులకు ప్లాస్టిక్ వాడకం తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలుదారులు క్లాత్ సంచి లేదా స్టీల్ బాక్స్ వంటి వాటికి అలవాటు పడేలా చూడాలని తెలిపారు.

మానవ అక్రమ రవాణాను నిరోధించాలి : జడ్జి

ప్రజాశక్తి-నందిగామ: పెను సవాలుగా మారిన మానవ అక్రమ రవాణా నిరోధించాలని నందిగామ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ షేక్ రియాజ్ పేర్కొన్నారు. నందిగామ మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో నందిగామ కెవిఆర్ కళాశాలలో ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. రియాజ్ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా కార్యకలాపాలు ప్రపంచానికి పెను సవాలుగా మారాయని తెలిపారు. వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనాలంటే ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని కోరారు. కఠినమైన చట్టాలు అమల్లో ఉన్నప్పటికీ డ్రగ్స్ మాఫియా పెరుగుతుందని, దీని నివారణకు ప్రజలు సహకరించాలని కోరారు. కెవిఆర్ కాలేజ్ ప్రిన్సిపాల్ పి రాయప్ప అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అద్దంకి మణిబాబు, మాజీ ఏజీపీలు మట్ట ప్రసాద్, రామకృష్ణ, గుర్రాల వెంకటరత్నం, వేల్పుల స్వామి, యరగొర్ల రామారావు, కొమ్మినేని మౌలేశ్వరరావు, కంతేటి శ్రీనివాసరావు, ఆతుకూరు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నేత ఉమామహేశ్వరావును అరెస్టు చేయాలని

పంచాయతీ కార్మికుల నిరసనలు

ప్రజాశక్తి-మైలవరం: మైలవరం పంచాయతీ పారిశుధ్య కార్మికురాలిపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక



మైలవరంలో నిరసన తెలియజేస్తున్న కార్మికులు

పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్మికులు నల్ల రిబ్బన్లు ధరించి గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ.కమల మాట్లాడుతూ పంచాయతీ కార్మికురాలు భవానీపై దాడి చేసిన ఉమామహేశ్వరరావును వెంటనే అరెస్టు చేయాలని లేని పక్షంలో ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మహిళా కార్మికులపై దాడి చేసిన వ్యక్తిని అరెస్టు చేయకుండా పోలీసులు తాత్సారం చేయడం కేసును నీరు కార్చేందుకేనని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ సుధాకర్, పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు వీరమ్మ, చంద్రరావు, ప్రశాంత్, శివ, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు వజ్రాల ధనలక్ష్మి, వి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. **కంచికచర్ల:** గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బి.భూషణం, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు. **తిరువూరు:** తిరువూరు నగర పంచాయతీ కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో గురువారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పోలీస్ ఉన్నత శాఖ అధికారులు స్పందించి ఉమామహేశ్వరావును తక్షణమే అరెస్ట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఆకుల రవి, శ్రామిక మహిళ కమిటీ నాయకురాలు రమణ, సామ్రాజ్యం, కృష్ణవేణి, వెంకటరమణ, మున్సిపల్ వర్కర్స్ యూని యన్ నాయకులు సురేష్, నాగరాజు, నరసింహారావు, విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్‌మీటర్లను రద్దు చేయాలి

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: స్మార్ట్‌మీటర్లను రద్దు చేయాలని 50వ డివిజన్లో గురువారం గొల్లపాలెం గట్టు, సాయిబాబా గుడి సెంటర్లో సంతకాలను సేకరించారు. ఈ సందర్భంగా సిపిఎం కార్పొరేటర్ బోయి సత్య బాబు మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచబోమని ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వ నేతలు అమలు చేయకుండా మోదీ ఆదేశాలతో జగన్మోహన్ రెడ్డి బాటలోనే నడుస్తుందన్నారు. ట్రూ అప్ సర్దుబాటు ఛార్జీల పేరుతో ప్రజల కష్టాన్ని దోచుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి వర్గ సభ్యులు తాడి పైడయ్య, సిపిఎం నగర కమిటీ సభ్యులు పి.రాజు, సిపిఎం, సిపిఐ నాయకులు మోకా దుర్గారావు, వి.శ్రీను, యం.రాము, పి.అప్పారావు, బల్ల నరసింహరాజు, ఆర్ దేవుడమ్మ, కొక్కిలిగడ్డ సత్యనారాయణ పాల్గొన్నారు. **తిరువూరు:** విద్యుత్ స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని తిరువూరు సుందరయ్య విజ్ఞానకేంద్రంలో



తిరువూరులో...



50వ డివిజన్‌లో...

గురువారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికే రకరకాల పద్ధతిలో పెంచిన విద్యుత్ ఛార్జీలతో సామాన్యుడు సైతం ఇబ్బందులు పడుతుంటే మూలిగే నక్కపై తాటికాయ పడినట్లుగా స్మార్ట్ మీటర్లు పెట్టి మరింత భారాన్ని మోపుతుందని సిపిఎం పట్టణ కార్యదర్శి మేకల నాగేంద్ర ప్రసా ద్, సిపిఐ నాయకులు షేక్ సుభా ని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పల్లెపాటి శ్రీనివాసరావు విమర్శించారు. విద్యుత్ స్మార్ట్ మీటర్ల వల్ల సంభవించే ఆర్థిక నష్టాన్ని, ఇబ్బందులను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్వీ.భద్రం, బి.వెంకటేశ్వరరావు, ఎస్.వెంకటేశ్వర్లు, పంతంగి శ్రీనివాసరావు, రవి, ఎం.ఇజ్రాయేలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జి.కృష్ణమోహన్, గంధం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వివిఆర్ కళాశాలలో ఓపెన్ ఇంటర్మీడియట్

ప్రజాశక్తి-మైలవరం: 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఓపెన్ ఇంటర్మీడియట్ అధ్యయన కేంద్రంగా వివిఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల కొనసాగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ సొంగ సరళకుమారి తెలిపారు. సెంటర్ నెంబర్ 1330321తో డైరెక్టర్, అప్స్ అమరావతి వారి నుండి ఉత్తర్వులు అందినట్లు తెలిపారు. పదవ తరగతి పాసై ఆగస్టు 31 నాటికి 15 సంవత్సరాలు పూర్తయిన వారు ఓపెన్ ఇంటర్మీడియట్ చదువులకు అర్హులని గరిష్ట వయోపరిమితి లేదన్నారు. వివరాల కోసం 9966553949 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

శిక్షణా తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి-మైలవరం: మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత టైలరింగ్, బ్యూటీషియన్ శిక్షణ తరగతులను స్థానిక నూజివీడు రోడ్‌లోని ఆ ట్రస్ట్ కార్యాలయంలో గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిడిపిఓ పుష్పలత మాట్లాడుతూ పేద మధ్యతరగతి మహిళల ఆర్థిక అభివృద్ధికి ఈ శిక్షణలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని మహిళలకు నైపుణ్యం ఉపాధి కల్పనకు ఎలాంటి ఖర్చు లేకుండా ఈ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ట్రస్ట్ అధ్యక్షురాలు కోయ సుధా మాట్లాడుతూ రెండు నెలల పాటు ఈ శిక్షణ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జూలకంటి ప్రసాద్, కార్యదర్శి విజయలక్ష్మి, కోశాధికారి విజయలక్ష్మి ట్రైనర్లు మహిళలు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నివారణపై అవగాహన

విజయవాడ: నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో విజయవాడ రైల్వే స్టేషన్ ప్రాంగణంలో ఆటో డ్రైవర్లకు మాదకద్రవ్యాలపై అవగాహనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిఆర్‌పిఎఫ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమణ మాట్లాడుతూ సమాజంలో ప్రతిఒక్కరు తమ వంతు బాధ్యతగా మాదకద్రవ్యాల నిర్మూలనకు సహకరించాలని, మాదకద్రవ్యాల వినియోగం వల్ల నేర ప్రవృత్తి పెరుగుతుందని చెప్పారు. గంజాయి, డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారాన్ని 1972కి అందించాలని కోరారు. జిల్లా ఈగల్ టీం సబ్ ఇన్స్పెక్టర్ వీరఆంజనేయులు మాట్లాడుతూ గంజాయి డ్రగ్స్ వినియోగం వల్ల శారీరక, మానసిక రుగ్మతలు తలెత్తుతాయన్నారు. ముఖ్యంగా యువత వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. మత్తు పదార్థాలకు అలవాటు పడితే విద్యార్థుల భవిష్యత్తు నాశనమవుతుందన్నారు. నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్లమూడి శేఖర్‌బాబు మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన బాలలను, యువతను డీ-ఎడిక్షన్ చికిత్స ద్వారా సాధారణ స్థితికి తీసుకురావచ్చన్నారు. ఈ చికిత్స అందించేందుకు నూజివీడులో బోస్కో డీ-ఎడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందుకోసం 9490492020 నెంబర్‌కు సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ రైల్వే సిఐటియు ఆటో యూనియన్ ప్రెసిడెంట్ ఎ.వి.రెడ్డి, కార్యదర్శి కోటయ్య పాల్గొన్నారు.



నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో యనమలకుదురులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాల అనర్థాలపై అవగాహన సదస్సుని స్క్రీన్ ప్రొజెక్టర్ ద్వారా ఏర్పాటు చేశారు. నీతోడు మానసిక వికాసకేంద్రం జాకబ్ రాజు మాట్లాడుతూ మొదట్లో సరదాగా తీసుకునే మత్తుపదార్థాలు క్రమేపీ నియంత్రణ కోల్పోయి మత్తుకు బానిసలు అవుతారన్నారు. మత్తుపదార్థాల వలన ఆరోగ్యం క్షీణించడంతో పాటు సామాజికంగా, ఆర్థికంగా నష్టపోయి కుటుంబ సత్సంబంధాలను కోల్పోతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నీతోడు మానసిక వికాస కేంద్రం జోనల్ కోర్డినేటర్స్ డి.వెంకటేశ్వరావు, జ్యోతి చంద్రిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శిరీషా, బి.వెంకటేశ్వరావు, కె.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

500 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-వత్సవాయి: మక్కపేట గ్రామంలో జయప్రద ఫౌండేషన్ ఛైర్మన్ తొండపు దశరథ జనార్దన్ రూపొందించిన హాస్పిటల్ ఆన్ వీల్స్ సంచార వైద్య శిబిరం ద్వారా మొత్తం 500 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వివిధ రకాల వైద్య విభాగాల నిపుణులు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లెల శివప్రసాద్, డాక్టర్ కామినేని భూపాల్ రావు, కోఆర్డినేటర్ కట్టా వెంకట నరసింహారావు పాల్గొన్నారు.



స్మార్ట్‌మీటర్లు రద్దు చేయాలని సంతకాల సేకరణ



మొవ్వ మండలంలో సంతకాలు సేకరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి- మొవ్వ : ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్లు బిగింపు నిలుపుదల చేయాలని, సర్దుబాటు చార్జీలు, విద్యుత్ సర్ చార్జీల ఎత్తివేయాలని, ప్రజలపై విద్యుత్ భారాలు వేయవద్దని కోరుతూ మొవ్వ మండలంలో పెదపూడి -కూచిపూడి సెంటర్లో వ్యాపారస్తులు వద్ద ముఖ్యమంత్రికి సమర్పించే వినతిపత్రంపై సంతకాల సేకరణ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శీలం నారాయణరావు, సిపిఐ పామర్రు నియోజకవర్గ కార్యదర్శి చెరుకు శ్రీనివాసరావు, ప్రజానాట్యమండలి మండల నాయకులు కొండా నాగేశ్వరావు, సిఐటియు మొవ్వ మండల నాయకులు చిగురుపల్లి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి** : స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలంటూ ప్రజాసంఘాల పిలుపుమేరకు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం లక్ష్మీపురం పంచాయతీ శివారు రామానగరం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పేరు బోయిన భాగ్యరాజు ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేశారు. అనంతరం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు యద్దనపూడి మధు మాట్లాడుతూ కార్పొరేట్ శక్తులకు ప్రజాధనాన్ని దోచి పెట్టేందుకే కూటమి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు బిగింపుకు సిద్ధమయిందని ఆరోపించారు. స్మార్ట్ మీటర్ల వల్ల విద్యుత్ వినియోగదారులు అదనపు చెల్లించి వస్తుందని వివరించారు. స్మార్ట్ మీటర్ల బిగింపు వ్యతిరేకిస్తూ ఈనెల 5వ తేదీన విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయలేని ఆయన పిలుపునిచ్చారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు** : ప్రమాదకరమైన స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని ఆగష్టు 5 వ తేదీ జరిగే నిరసన కార్యక్రమం లో ప్రజలు అందరూ పాల్గొనాలని ప్రజావేదిక నాయకులు అజ్మీర వెంకటేశ్వరరావు కోరారు. మండలంలోని లంకపల్లి గ్రామంలో స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా, విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ ప్రజావేదిక ఆధ్వర్యంలో జరిగే పోరాటానికి ప్రజలంతా సమాయత్తం కావాలి అని కరపత్రాల పంపిణీ చేశారు. కళ్ళం జయరాజు, చింతపల్లి నిరీక్షణరావు, పవన్ కుమార్, ఆనందబాబు, వినయ్ కుమార్, మరియదాసు, కోటేశ్వరరావు తదితరలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పామర్రు** : ప్రజలకు భారంగా మారిన విద్యుత్ సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలని అవసరం లేకపోయినా బలవంతంగా బిగిస్తున్న స్మార్ట్ మీటర్లు ఆపాలని కోరుతూ రావి హరి గోపాల్ నగర్ నందు కరపత్రాల పంపిణీ, సంతకాల సేకరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంగాధర్, మోహన్‌రావు, దుర్గాప్రసాద్, మేరీ,వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ** : గుడివాడ పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీ 7వ వార్డులో స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ చేసి సచివాలయం అడ్మిన్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ సి పి రెడ్డి, సాహితీ స్రవంతి అధ్యక్షుడు ఎల్ సురేంద్ర, పి రజిని, సత్యవతి, శనగపాటి నాగేశ్వరరావు, మాల మహానాడు నాయకుడు పంతగాని సురేష్, భాష, బసవలింగం పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు** : విద్యుత్ చార్జీల భారాన్ని తగ్గించాలని స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని కోరుతూ ప్రజా వేదిక ఆధ్వర్యంలో కంకిపాడు,ఉప్పులూరు గ్రామాల్లో కరపతాల పంపిణీ చేసి సంతకాల సేకరించారు. ప్రజావేదిక నాయకులు టి నరేష్, పి రంగారావు, వీ శివశంకర్, జి కుమారి, కె. నాంచరయ్య రయ్యా,టి దివ్య ప్రశాంతి పాల్గొన్నారు.



కంకిపాడు మండలంలో...



పామర్రు మండలంలో...

జిల్లాస్థాయి క్రీడా కార్యదర్శుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాస్థాయి క్రీడా కార్యదర్శుల నియామకానికి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి పివి జె.రామారావు తెలిపారు. ప్రస్తుత క్రీడా కార్యదర్శుల సమయం ముగిసినందున తిరిగి నూతన కార్యదర్శులు నియామకం చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ నియామకం 2025-26 నుంచి 2026-2027 సంవత్సరానికి అండర్14, అండర్17 అండర్19 సంభందించి ఉంటుందన్నారు. కాబట్టి అభ్యర్థులు 58 సంవత్సరాలలోపు వయస్సు కలిగి, కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన వారిని ప్రతిభ ఆధారంగా జిల్లాస్థాయి క్రీడా కార్యదర్శులుగా నియమిస్తామన్నారు. గతంలో జిల్లా క్రీడా కార్యదర్శిగా పనిచేసిన వారు అనర్హులన్నారు. కావున, జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్ మరియు మున్సిపల్ పాఠశాలలో (ఫిజికల్ డైరెక్టర్లు) పియిటీలుగా పనిచేస్తూ పై అర్హతలు కలిగిన వారు ఆగస్టు 4 తేదీ లోపు మచిలీపట్నంలోని జిల్లా విద్యా శాఖాధి కారి వారి కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించాలన్నారు.

నారా లోకేష్‌కు స్వాగతం

ప్రజాశక్తిలి-గన్నవరం : సింగపూర్ పర్యటన అనంతరం హైదరాబాద్ చేరుకొని అక్కడ నుండి ప్రత్యేక విమానంలో గురువారం గన్నవరం విమానశ్రయానికి ఐటీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చేరుకున్నారు. విమానాశ్రయంలో మహిళ లు టీడీపీ కార్యకర్తలు తెలుగు తమ్ముళ్ల ఘన స్వాగతం పలికారు. విమానాశ్రయం కి వచ్చిన అభిమానులతో ప్రతి ఒక్కరితో ఫోటో దిగారు నారా లోకేష్. అనంతరం కారులో ఉండవల్లి వెళ్లారు.

మెప్మా అర్బన్ మార్కెట్ ప్రారంభం



మెప్మాబజార్ పరిశీలిస్తున్న కమిషనర్

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ పురపాలక సంఘం పరిధిలో గురువారం మెప్మా బజార్ అర్బన్ మార్కెట్‌ను మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మెప్మా బజారులో పొదుపు సంఘాల మహిళలు తయారు చేసిన వస్తువులు, తినుబండారాల అమ్మకం, ప్రదర్శన జరిగింది. ప్రతినెల అర్బన్ మార్కెట్ నిర్వహిస్తామని జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ సంద ర్భంగా అర్బన్ మార్కెట్‌ని కమిషనర్, అసిస్టెంట్ కమిష నర్‌లు సందర్శించారు. ఈ మెప్మా బజారులో 25 నుంచి 40 రకాల ఉత్పత్తులు అమ్మకం, ప్రదర్శన చేసినట్లు అధికారులు తెలిపారు.

యూరియా కొరతతో రైతుల్లో ఆందోళన

ప్రజాశక్తి-ఉయ్యూరు : మండల పరిధిలో యూరియా అందుబాటులో లేక రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో ఉయ్యూరు, మండల పరిధి గ్రామాల్లో ఇప్పటివరకు షుమారు 10వేల ఎకరాల్లో రైతులు వరి నాట్లువేయగా ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘా లు, ఎరువుల దుఖాణాల్లో యూరియా లేక పోవడంతో రైతుల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమవు తున్నాయి. దాదాపు అన్ని గ్రామాలపరిధిలో వరినాట్లు పూర్తికావస్తున్నా అవసర మైన యూరియ లేక రైతులు ఇబ్బంది పడుతున్నారు. గతసీజన్ కంటే ప్రస్తుత సీజన్ లో యూరియా ఎక్కువగా వచ్చినప్పటికి మున్ముందు దొరకదేమో అనే భయాందోళనతో రైతులు ఎక్కువగా తీసుకుని నిల్వ చేసుకుంటున్నారని అధికారులు చెబుతున్నారు. నానో లిక్విడ్ యూరియా అందుబాటులో ఉన్నప్పటికి నమ్మకంలేక కొనుగోలుచేసేం దుకు రైతులు ఇష్టపడడం లేదని అధికారులు తెలుపుతున్నారు.

గత సీజన్ కంటే ఎక్కువగా వచ్చింది

బి.నిస్సీగ్రేస్, మండల వ్యవసాయ అధికారి

మండలపరిధిలో కొన్ని సహకార సంఘాలకు గత ఖరీఫ్ వచ్చిన దానికంటే ప్రస్తుత సీజనకు ఎక్కువగా వచ్చినా అవసరానికి మించి కొందరు రైతులు తీసుకువెళ్లి నిల్వ చేసుకోవడంతో కొరత ఏర్పడింది. నానో యూరియా అందుబాటులో ఉన్నప్పటికి తీసుకునేందుకు రైతులు ఆసక్తి చూపడం లేదు.

ఉమాదేవి ఉద్యోగవిరమణ

ప్రజాశక్తి-గన్నవరం : అంకిత భావంతో నలబై ఏళ్ల పాటు ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగి ఎంతో మంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దిన ఉమాదేవి ఆదర్శణీయురాలని యూటీఎఫ్ జిల్లా కోశాధికారి మరీదు వరప్రసాద్ అన్నారు. మండలంలోని దావాజీగూడెం జడ్పీహైస్కూల్ సోషల్ ఉపాధ్యాయినిగా పని చేస్తున్న లంకె ఉమాదేవి పదవీ విరమణ సభ గురువారం జరిగింది. ఈ సందర్భంగా వర ప్రసాద్ మాట్లాడుతూ యూటీఎఫ్‌లో ఆమె ఉత్సాహంగా పని చేసేవారని చెప్పారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం చేసిన ఆందోళనలో పాల్గొనే వారన్నారు. శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. అనంతరం ఉమాదేవి, రామకష్ణ దంపతులను ఘనంగా సత్కరించారు. యూటిఎఫ్ నాయకులు జి.గోవిందరాజులు, కర్రా వర - ప్రసాద్, దాసరి శివ ప్రసాద్, కె.మధుసూధనరావు, జ్ఞానానందం, శంకరరావు, కుమార్, శోభన్, సీతారాయ్య, స్వరాజ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



ఉమాదేవి దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

భూసర్వేపై వినతుల స్వీకరణ

ప్రజాశక్తి-ఉయ్యూరు : భూమి అనుభవ స్వభావం, పేర్లలో అక్షర దోషాలు, తప్పుగా నమోదైన ఆధార్/ఫోన్ నంబర్ల సవరణ లేదా కొత్తగా నమోదు. పూర్వార్జిత, కొనుగోలు ద్వారా జరిపిన చేర్పులు, మార్పులు రెవిన్యూ రికార్డులలో సరిచేయుటకు నవంబరు 15 వరకు ప్రభుత్వం ఇచ్చిన గడువులోపల సద్వినియోగం చేసుకోవాలని మండల తహసీల్దార్ ఎం. సురేశ్ కుమార్ అన్నారు. కాటూరు, కలవపాములలో గురువారం గ్రామసభ నిర్వహించి భూయజమానుల నుండి ఆర్జీలు స్వీకరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రీ సర్వేచేయుటకు ప్రతిపాదించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలన్నారు. సర్పంచ్ కొడాలి ఆశాజ్యోతి, కార్యదర్శి సుబ్బారావు. రైతులు ఆళ్ల శ్రీకాంత్, కొలుసు పోతురాజు తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక ఆఫర్‌తో మలబార్ స్వర్ణాభరణాల అమ్మకాలు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : శ్రావణమాసం ప్రారంభం సందర్భంగా మహిళలు అత్యంత ఇష్టంగా జరుపుకునే వరలక్ష్మి పూజలకు ప్రత్యేక ఆఫరుతో కూడిన మలబార్ స్వర్ణభరణాల అమ్మకాలు పరిమిత కాలం మాత్రమే అందుబాటులో ఉంటాయని మచిలీపట్నం మలబార్ గోల్డ్ షోరూం మేనేజర్ తాడి గంగారావు, మార్కెటింగ్ హెడ్ వీరకృష్ణ తెలియజేశారు. గురువారం మచిలీపట్నం మలబార్ గోల్డ్ షోరూంలో పత్రికలతో మాట్లాడుతూ శ్రావణమాసం సందర్భంగా మలబార్ గోల్డ్ నందు కొనుగోలు చేసే ప్రతి ఆభరణం28 పాయింట్లు నాణ్యత తనిఖీ చేయబడుతుందని తెలిపారు. ప్రతి కొనుగోలు కు సంబంధించి ఒక సంవత్సరం ఉచిత భీమా మద్దతు ఉంటుందన్నారు. వినియోగదారులు తమ పాత బంగారం లేదా వజ్రాలు మార్పిడి చేసుకున్నప్పుడు వందశాతం విలువ లభిస్తుందని హామీ ఇచ్చారు. అన్ని రకాల ఖర్చులను వివరణాత్మకంగా చూపించే పారదర్శక ధరలు పట్టిక పట్ల వినియోగదారుల సంతృప్తిని వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. బాధ్యతాయుతమైన వ్యాపార పద్ధతులకు కట్టుబడి ఉండే మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ బంగారం, వజ్రాలు ధ్రువీకరిం చబడిన అధీకత మార్గాల ద్వారా నైతికంగా సేకరించబ డుతున్నాయని సంస్థ హామీ ఇస్తున్నట్లు చెప్పారు. కార్పొరేట్ సామాజిక బాధ్యతకు సంస్థ కట్టుబడి వ్యాపార లావాదేవీల ద్వారా వచ్చిన లాభాల నుంచి ఐదు శాతం విద్య, ఆరోగ్య సంరక్షణ, గహ నిర్మాణం, పర్యావరణ పరిరక్షణ, ఆకలి నిర్మూలన, మహిళా సాధికారికత కార్యక్రమాలకు కేటాయించడం ద్వారా సమాజంలో స్థిరత్వ స్థాపనకు పాటుపడుతోందన్నారు.

విశ్రాంత ఉద్యోగులు సమాజ శ్రేయస్సుకు కృషి చేయాలి

- రాష్ట్ర ఎస్‌సి కమిషన్ చైర్మన్ కెఎస్ జవహర్

ప్రజాశక్తి-ఘంటసాల : పదవీ విరమణ చేసిన ఉద్యోగులు సమాశ్రేయస్సు కొరకు ప్రజాహిత కార్యక్రమాలలో పాల్గొనేలా చొరవ చూపాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కెఎస్ జవహర్ పేర్కొన్నారు. ఘంటసాల మండలం గోగినేనిపాలెం జెడ్ పి హైస్కూల్‌లో స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న నలకుర్తి సుధాకరారావు పదవీవిరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జవహర్ మాట్లాడుతూ సమాజంలో సామాజిక వివక్ష ఇప్పటికీ వివిధ రుపాలలో కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులు వివిధసానుకూల ఆలోచనలు, వ్యాపకాలతో జీవితాన్ని ఆహ్లాదకరంగా గడపాలన్నారు. సుధాకరారావు సర్వీస్ అంత వివాదరహితుడిగా అందరి మన్ననలు పొంది అనేక మంది విద్యార్థులను భవిష్యత్ ను తీర్చిదిద్దారన్నారు. ఈ కార్యక్రమం విశ్రాంత ఎంఈఓ వేమూరి మురళీకృష్ణ అధ్యక్షతన జరుగగా హెచ్ఎం కష్ణ కుమారి, ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దేవర పల్లి సురేష్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు కైతేపల్లి దాస్, మండల ప్రముఖులు సుభాష్ చంద్ర బోస్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ పాల్గొన్నారు.



డాక్టర్ శ్రీనివాస్‌కు అంతర్జాతీయ పురస్కారాలు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖ న్యాయ నిష్ణాతులు మానవ హక్కుల కార్యకర్త డాక్టర్ శ్రీనివాస్ కావేటి,



అంతర్జాతీయ మానవ హక్కులు, న్యాయ సంస్కరణలు, ప్రపంచ న్యాయవాదానికి చేసిన విశేష కృషికి మూడు ప్రతిష్ఠాత్మక ప్రపంచ పురస్కారాలతో సత్కరించారు. నెల్సన్ మండేలా అవార్డు, ఆక్స్ఫర్డ్, యునైటెడ్ కింగ్డమ్ నెల్సన్ మండేలా అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా యునైటెడ్ కింగ్డమ్లోని ఆక్స్ఫర్డ్లో జరిగిన అధికారిక కార్యక్రమంలో డాక్టర్ కావేటికి నెల్సన్ మండేలా అవార్డును ప్రదానం చేశారు. న్యాయ సమానత్వం, రాజ్యాంగ సంస్కరణలు, అట్టడుగు వర్గాలకు న్యాయం అందించడంలో ఆయన నాయకత్వానికి గుర్తింపుగా, ఆక్స్ఫర్డ్ లార్డ్ మేయర్, కౌన్సిలర్ లుబ్నా అర్షద్ ఈ అవార్డును అందజేశారు. "మండేలా పేరు మీద గౌరవించబడటం న్యాయం, గౌరవం కోసం జరిగే నిరంతర పోరాటాన్ని గుర్తుచేస్తుంది. ఈ అవార్డు సమానత్వం, మానవ హక్కుల విలువల పట్ల నా నిబద్ధతను పునరుద్ఘాటిస్తుందని డాక్టర్ కావేటి తన స్వీకార ప్రసంగంలో అన్నారు.

రేపు న్యాయ సేవా సదస్సు

ప్రజాశక్తి-తిరువూరు: ఈ నెల 2వ తేదీన ఎ.కొండూరు మండలం గోపాలపురంలోని ఎస్ఎన్ కన్వెన్షన్ హాలులో డివిజన్ స్థాయిలో నిర్వహించనున్న న్యాయ సేవా సదస్సును విజయవంతంగా జరిగేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్డీవో కె. మాధురి ఆయా శాఖల అధికారులకు ఆదేశాలిచ్చారు. గురువారం ఆర్డీఓ తిరువూరులోని తన కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. సదస్సులో మాదకద్రవ్యాల వినియోగం వల్ల ఎదురయ్యే సమస్యలు, వాటి నిర్మూలన తదితర అంశాలపై అవగాహన కలిగించడంతో పాటు బాధితులకు చట్టాలపై ప్రజలకు వివరించడం జరుగుతుందని ఆమె తెలిపారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నేరావుపేట గ్రామ సర్పంచ్ బాణావతు ప్రశాంతి అన్నారు. గ్రామంలో జరుగుతున్న పారిశుధ్య పనులను ఆమె పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: మండల పరిధిలోని కుదప గ్రామంలో పారిశుధ్య పనులు పరిశీలన కోసం 'స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్' టీం పర్యటించింది. ఈ సందర్భంగా గ్రామంలో పాఠశాలు, గృహాలు, అంగన్వాడీ సెంటర్లు, మరుగుదొడ్ల నిర్వాహణను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ డిఎల్పీఓ రాఘవన్, ఇన్‌ఛార్జ్ ఎంపిడిఓ ప్రభాకర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజు తదితరులు పాల్గొన్నారు.

స్పోకెన్ ఇంగ్లీషు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-తిరువూరు: ఇంగ్లీష్ వ్యాకరణంతో పెద్దగా అవసరం లేకుండా ప్రాథమిక స్థాయిలో ఇంగ్లీష్ నేర్చుకోవడానికి రూపొందించిన క్లాస్ రూమ్ ఇంగ్లీష్ స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలను కోడూరు మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. రాంప్రదీప్ గురువారం విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. విద్యార్థులలో ఇంగ్లీష్ అంటే భయం పోగొట్టడానికి తాను ఈ పుస్తకం రాసిన ట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.నాగేంద్రరావు, వి.తేజస్విని, వి.జయశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు సెయింట్ అన్స్ స్కూల్ లో విద్యార్థులకు చట్టాలపై ఎస్ఐ సత్యనారాయణ గురు వారం అవగాహన కల్పించారు. చిన్న పిల్లలపై నేరాలు, డ్రగ్స్, గంజాయి, సైబర్ నేరాలు, ట్రాఫిక్ గురించి డయల్ 112 డైల్ 1930 గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గెలాక్సీ జెడ్ ఫోల్డ్-7కు విశేష స్పందన

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 7 కోసం అపూర్వమైన డిమాండ్‌ను అందుకున్నట్లు సంస్థ మార్కెటింగ్ ఇంచార్జి కె. ఈశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన మార్కెట్లలో ఈ స్మార్ట్‌ఫోన్ 'అవుట్-ఆఫ్-స్టాక్'గా ఉందని, అపూర్వమైన ఈ డిమాండ్‌ను తీర్చడానికి కంపెనీ నోయిడాలోని దాని తయారీ కర్మాగారంలో అవసరమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు.

మంచినీరు, టిడ్కో ఇళ్ల నిర్మాణాలపై రగడ



ప్రజాశక్తి-నందిగామ

నందిగామ పట్టణంలో ప్రజలకు మంచి నీళ్లు, టిడ్కో ఇళ్ల నిర్మాణాలపై కౌన్సిలర్లు రగడ చేశారు. వాదోపవాదాలు చేసుకుంటూ టిడిపి, వైసీపీ కౌన్సిలర్లు కౌన్సిల్ సమావేశం వేడెక్కించారు. నందిగామ బాబు జగజ్జీవన్ రామ్ ఫంక్షన్ హాల్‌లో గురువారం మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం ఛైర్మన్ మండవ కష్ణకుమారి అధ్యక్షతన నిర్వహించారు. మంచినీరు, టిట్కో ఇళ్ళ నిర్మాణం తదితర అంశాలపై అధికార, ప్రతిపక్ష కౌన్సిల్ సభ్యుల మధ్య కొద్దిసేపు వాదోపవాదనలు జరిగాయి. ప్రతిపక్ష కౌన్సిలర్లు యాకూబ్ అలి , కిరణ్ మాట్లాడుతూ నందిగామ పట్టణం లో కొరత లేకుండా అందరికీ మంచినీరు అందించాలని డిమాండ్ చేశారు. టిడ్కో ఇళ్ళు త్వరితగతిన నిర్మించి లబ్ధిదారులకు అందజేయాలని డిమాండ్ చేశారు. అధికారపక్ష కౌన్సిలర్ సభ్యులు మారం అమరయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వ 5 సంవత్సరాల కాలంలో టిడ్కో ఇళ్ళు ఎందుకు నిర్మించలేక పోయారని ప్రశ్నించారు. ఛైర్మన్ మండవ కష్ణకుమారి మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం వచ్చి సంవత్సరకాలం అయిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అప్పుల లో ఉన్న విషయం అందరికీ తెలిసినదే నని, సమయం పడుతుందని శాసనసభ్యులు సౌమ్య సహకారంతో ముందు ముందు రోజులలో అన్నీ పనులు పూర్తి చేస్తామని అన్నారు. కమిషనర్ లోవరాజు పర్యవేక్షణలో నిర్వహించిన సమావేశంలో ముఖ్యంగా నందిగామ పట్టణంలో చేపట్టబోయే డ్రైన్లు, సిసీ. రోడ్ల నిర్మాణం, మంచినీళ్ల పైపులైన్లు, కరెంటు స్తంభాల ఏర్పాటు తదితర అంశాలకు సంబంధించి న 43 అంశా లకు సంబంధించి పనులకు కౌన్సిల్ సమావేశంలో ఆమోదించారు. కమిషనర్ లోవరాజు మాట్లాడుతూ ప్రాధాన్యతా క్రమం లో మిగిలిపోయిన పనులు పూర్తి చేస్తామని, అందరికీ మంచినీళ్ల అందించే దానికి చర్యలు తీసుకుంటామన్నారు.

కార్మికురాలిపై దాడికి పాల్పడిన ఉమాను అరెస్టు చేయాలి

సిపిఎం, సిఐటియు, కెవిపిఎస్ డిమాండ్

ప్రజాశక్తి-విజయవాడ: మైలవరం పంచాయతీ కార్మికురాలిపై దాడి చేసిన కటూరు ఉమామహేశ్వరరావును వెంటనే అరెస్ట్ చేయాలని సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. మైలవరం గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికురాలు బిజిలీ భవానీపై అదే గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు కట్టూరు ఉమామహేశ్వరరావు దాడి చేసి 48 గంటలైనా పోలీసులు ఇంతవరకు నిందితుడిని అరెస్ట్ చేయకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. నిందితులు భవాని కుటుంబ సభ్యులను ప్రలోభపరిచేలా కూటమి నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా బాధితురాలి కుటుంబ సభ్యులకు, సిపిఎం, సిఐటియు జిల్లా నాయకులకు పోలీసు అధికారులు ఇచ్చిన హామీ మేరకు నిందితుడిని వెంటనే అరెస్ట్ చేయాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

బాధితురాలికి న్యాయం చేయాలి : సిఐటియు, కెవిపిఎస్

పారిశుధ్య కార్మికురాలు భవానిపై దాడి చేసి గాయపరిచిన ఉమామహేశ్వరావుని వెంటనే అరెస్ట్ చేయాలని, బాధితురాలికి న్యాయం చేయాలని సిఐటియు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎ.వెంకటేశ్వరరావు, ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.క్రాంతికుమార్, జి.నటరాజ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గిరిజన మహిళా కార్మికురాలిని దారుణంగా కొట్టినా, పోలీసులు ఇప్పటివరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడం సరైంది కాదన్నారు. పోలీసులు ఉమామహేశ్వరావుని అరెస్టు చేయకపోవడం అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నట్లు అనిపిస్తుందన్నారు. నిందితుడిని అరెస్టు చేయాలని శుక్రవారం పట్టణ, మండల కేంద్రాల్లో నిరసనలు తెలియజేయాలని పిలుపునిచ్చారు.

కూటమి మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : అవినాష్

ప్రజాశక్తి-విజయవాడ: బాబు షూరిటీ... మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా 15వ డివిజన్ స్థాయిలో వైసిపి కార్యాలయంలో గురువారం విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం పూర్తిగా విస్మరించి, కారు చౌకగా ప్రభుత్వ భూములను కంపెనీలకు దారాదత్తం చేస్తుందని దుయ్యబట్టారు. మోసపు వాగ్దానాలతో ఎన్నికల్లో గెలిచిన తరువాత ప్రతిపక్ష పార్టీల నేతలను ఇబ్బందులకు గురి చేయడమే ఈ ప్రభుత్వం పనిగా పెట్టుకుందని అన్నారు. రానున్న కాలంలో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున పోరాడటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, మాజీ డిప్యూటీ మేయర్ ఆళ్ల చెల్లారావు, సీనియర్ నాయకులు కడియాల బుచ్చిబాబు పాల్గొన్నారు.

కూటమిగా వచ్చి మోసం చేశారు : జోగి

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: మూడు పార్టీలు కలిసి కట్టుగా వచ్చి మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్నాయని వైసిపి మైలవరం నియోజకవర్గ సమన్వయకర్త జోగి రమేష్ విమర్శించారు.. రెడ్డిగూడెం మండల కేంద్రంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు కుప్పిరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన బాబు షూరిటీ – మోసం గ్యారంటీ కార్యక్రమంలో రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల సంక్షేమం కోసం కృషి చేసిన వ్యక్తి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయ భాస్కర్ రెడ్డి, వైస్ ఎంపీపీ చాట్ల రాబర్ట్, రెడ్డిగూడెం సర్పంచి మల్లాది రాణి తదితరులు పాల్గొన్నారు.

కరెంటు షాక్‌తో లారీడ్రైవర్ మృతి

ప్రజాశక్తి-జి.కొండూరు: జి.కొండూరు మండలం కవులూరు వద్ద గురువారం లారీడ్రైవర్ మృతిచెందిన ఘటన చోటుచేసుకుంది. కవులూరు వద్ద రోడ్డు నిర్మాణం కోసం గోపి (30) టిప్పర్ లారీలో కంకర్ తీసుకువెళ్లాడు. అన్ లోడింగ్ చేస్తుండగా టిప్పర్‌కు విద్యుత్ లైన్లు తగలడంతో లారీ డ్రైవర్ అక్కడికక్కడే మృతిచెందాడు. గోపి చెరువు మాధవరం గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. అతనికి కూతురు, కొడుకు ఉన్నారు.

వెంకటేశ్వరరావుకు తుది వీడ్కోలు



ప్రజాశక్తి-విజయవాడ: సిపిఎం సీనియర్ నేత పొనుగోటి వెంకటేశ్వరరావు అంత్యక్రియలు కృష్ణలంక స్వర్గపురిలో గురువారం నిర్వహించారు. వెంకటేశ్వరరావు అంతిమ యాత్ర ఆయన స్వగహం రాజీవ్ నగర్ నుండి బయలు దేరి ప్రకాష్ నగర్ సెంటర్ వరకు సాగింది. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ వెంకటేశ్వరరావు తుది శ్వాస విడిచే వరకు సిపిఎం జెండా ప్రజల జెండా అని చాటి చెప్పారన్నారు. తనతో పాటు కుటుంబం, బంధు మిత్రులను, ఇంటి చుట్టూ ఉన్న ప్రజలను ప్రజా సమస్యలపై ఆయా సందర్భాల్లో సిపిఎం నిర్వహించిన ఆందోళన, పోరాటాల్లో పాల్గొనేటట్లు చేశారన్నారు. రాజీవ్ నగర్ ఇళ్లకు పట్టాలు నామమాత్ర ధరకు ఇవ్వాలని జరిగిన పోరాటంలో కీలక పాత్ర పోషించారన్నారు. కళారంగం పట్ల ఎనలేని ప్రేమ, అభిమానంగా తన జీవితం గడిపారన్నారు. కోలాటం గురువుగా దశాబ్దాల పాటు కోలాట దళాలకు శిక్షణ ఇచ్చారని చెప్పారు. కష్ణలంక. రాజీవ్‌నగర్‌లో పదుల సంఖ్యలో దళాలు తయారు చేశారని పేర్కొన్నారు. వెంకటేశ్వరరావు కుమారుడు జగన్ పార్టీ సభ్యులని, తన భార్య మహిళా సంఘంలో పని చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి రమణారావు, కార్యదర్శి వర్గ సభ్యులు కె దుర్గారావు, నగర కమిటీ సభ్యులు ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, ఎస్‌కె పీరూ సాహెబ్, వెంకటరెడ్డి, వై సుబ్బారావు, డివిజన్ కార్యదర్శి బి రాంబాబు, నాయకులు పి సాంబిరెడ్డి, ఎల్ నిర్మల, బి అమ్ములు, పి పిచ్చమ్మ, ఎస్ కె మునాఫ్, పటేల్, నీలం శ్రీను తదితరులు పాల్గొన్నారు.



గ్రంథాలయ అభివృద్ధిలో సంపత్ పాత్ర మరువలేనిది

విజయవాడ: సత్యనారాయణపురంలోని చిత్తరంజన్ గ్రేడ్-2 శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాల అధికారి పి.సంపత్‌కుమార్ ఉద్యోగ విరమణ సత్కార సభ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వేములపల్లి రవికుమార్ మాట్లాడుతూ సంపత్ కుమార్ అంకితభావంతో, నిజాయితీగా పని చేశారన్నారు. గ్రంథాలయాన్ని అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించారన్నారు. దాతల నుండి ఫర్నిచర్, పుస్తకాలు సేకరించి పాఠకులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించారన్నారు. కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ హెడ్ ఆఫీస్ సూపరింటెండెంట్ విజయకుమార్ మాట్లాడుతూ సంపత్ కుమార్ గ్రంథాలయ పాఠకులతో నేర్పుగా వ్యవహరించేవారున్నారు. ఈ కార్యక్రమంలో శారదా కాలేజ్ ప్రిన్సిపల్ లుక్కా శ్రీధర్, ఉమ్మడి కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ యూనియన్ అధ్యక్షులు బీరం వెంకటరమణ, గౌరవ అధ్యక్షులు కల్లేపల్లి మధుసూదన రాజు, కె.నాగరాజు, ఐ.వి రామారావు, రిటైర్డ్ లెక్చరర్ బి.సావిత్రి, కె.రాంబాబు, ఆర్.శ్రీనివాసులు, కె.ప్రణీత పాల్గొన్నారు.

కంచికచర్ల ఎస్ఐగా విశ్వనాథ్

ప్రజాశక్తి-కంచికచర్ల: కంచికచర్ల ఎస్ఐగా పి.విశ్వనాథ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. విజయవాడ కమిషనరేట్ పరిధిలోని ఉయ్యూరు పోలీసుస్టేషన్‌లో పని చేస్తున్న విశ్వనాథ్ సాధారణ బదిలీల్లో భాగంగా కంచికచర్లకు బదిలీ అయ్యారు. ఇక్కడ పని చేస్తున్న ఎస్ఐ బి.రాజు విజయవాడ సిసిఎస్‌కు బదిలీ అయ్యారు.



సాధారణ బదిలీలో భాగంగా విజయవాడ సిసిఎస్ కు బదిలీ అయిన ఎస్సై బోనగిరి రాజుని కంచికచర్ల పోలీస్ స్టేషన్ సిబ్బంది గురువారం ఘనంగా సత్కరించారు. ఏడాది కాలంగా కంచికచర్లలో రాజు విధులు నిర్వర్తించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.



మంచినీటి సమస్య పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలం చంద్రాల శివారు సింగలూరు వాసులకు మంచినీటి సమస్యను పరిష్కరించి వారి దాహార్తిని తీర్చాలని ప్రముఖ సంఘ సేవకుడు డాక్టర్ బండారు శ్యామ్ కుమార్ అధికారులకు విన్నవించారు. సింగలూరులో మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు ఎంపీడీవో ఎండి ఇమ్రాన్, డిప్యూటీ ఎండి ఎంపీడీవో ఏజేఎల్ నరసింహారావు గురువారం గ్రామంలో పర్యటించి గ్రామ స్తులతో మాట్లాడారు. గ్రామానికి స్వచ్ఛమైన తాగునీరు అందించాలని గ్రామస్తులు కోరారు. కలుషితమైన తాగునీటి సమస్య వల్ల చర్మవ్యాధులు వస్తున్నాయని స్థానిక మహిళలు అధికారులకు విన్నవించారు. రోజురోజుకు చర్మవ్యాధిగ్రస్తుల సంఖ్య నానాటికీ పెరుగుతుందని వాపోయారు. పంట పొలాల నుంచి వచ్చే మురుగు మంచినీటి చెరువులోకి చేరటం వలన ఈ వ్యాధులు తలెత్తుతున్నాయని ఆరోపించారు. తమ గ్రామంలోని గ్రామ పంచాయితి మంచినీటి చెరువుకు రక్షణ లేక పశువులు దిగుతున్నాయని చెప్పారు. ఆ చెరువుకు అధికారులు సర్వే చేయించినట్లు పేర్కొన్నారు. ఆ చెరువుకు ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేయాలని కోరారు.గ్రామస్తుల వినతికి స్పందించిన ఎంపీడీఓ చర్యలు చేపట్టి సమస్యా పరిష్కారం వైపు పని చేస్తామని హామి ఇచ్చారు. గ్రామ సర్పంచ్ కాలిశెట్టి అర్జునరావు, కార్యదర్శి రాజేంద్ర, గ్రామస్తులు ఉద్దంటి నాగ మలేశ్వరరావు, మాచర్ల రమణయ్య, తుమ్మలచర్ల లక్ష్మణరావు, బిట్రా అర్జునరావు, కోట పైడేశ్వరరావు, ఆకురాతి హనుమంతరావు, నందం రమణ, మాచర్ల పెద్దిరాజులు, ఆకురాతి జనార్ధనరావు పాల్గొన్నారు.

వైసిపి నాయకుల అసత్య ఆరోపణలు తగదు : టిడిపి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఆర్‌బికెలతో దోపిడీ చేసినవాళ్లే ఇప్పుడు ఖాళీ గోదాముల వద్దకు వెళ్లి డ్రామాలు చేయడం వైసిపి పార్టీ ప్రత్యేకత అని పలువురు టిడిపి నాయకులు విమర్శించారు. గురువారం స్థానిక నియోజక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో తెలుగుదేశం పార్టీ రూరల్ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పిఏసి ఎస్ లను పునరుద్ధరించి, యూరియా, డీఏపీ వంటి ఎరువులను సమర్థవంతంగా అందిస్తున్నామన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా రైతుల సంక్షేమంపై తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారంటూ వైసిపి ఇంచార్జి పేర్ని కష్ణ మూర్తిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్కెటింగ్ అడ్వైజరీ చైర్మన్ కుంచె నాని , మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పంచపర్వాల కాశీ విశ్వనాథం, పార్టీ నాయకులు మేనవల్లి నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి - గుడివాడ : పర్వతనేని ఆనంద్ పుట్టినరోజు సందర్భంగా పలు వృద్దుల ఆశ్రమంలో అన్నదానం నిర్వహించారు. గురువారం స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియం కమిటీ మాజీ సంయుక్త కార్యదర్శి పర్వతనేని ఆనంద్ 70వ పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలోని వద్దులకు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సేవల్లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ముందంజ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి (ఐఆర్సిఎస్) సమాజ సేవా కార్యక్రమాల్లో ఎంతో ఘన చరిత్ర ఉందని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ పేర్కొన్నారు. గురువారం నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఇండియన్ నెట్ ఆఫ్ సొసైటీ వార్షిక సర్వసభ్య సమావేశం సొసైటీ అధ్యక్షులు జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మానవత, నిస్పాక్షికత, తటస్థత, స్వతంత్రత, ఐక్యత, సార్వత్రికత, స్వచ్ఛంద సేవలకు ప్రతీకగా నిలుస్తోందన్నారు. సమాజసేవే పరమార్ధంగా సొసైటీ స్వచ్ఛందంగా పనిచేస్తుందన్నారు. జిల్లాలో ఇంకా చాలా మంచి కార్యక్రమాలు చేయాల్సి ఉందని, ఇకనుంచి సొసైటీ మరింత మంచి పనితీరు కనపరిచేందుకు కషి చేయాలన్నారు. ఐ ఆర్ సి ఎస్ రాష్ట్ర పరిశీలకులు రామచంద్రరాజు, .ఐఆర్‌సిఎస్ కార్యదర్శి బి.శంకర్నాథ్, డిఆర్ఓ కె చంద్రశేఖర రావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలిశర్మ

చల్లపల్లి తహశీల్దార్‌కు సన్మానం

ప్రజాశక్తి-చల్లపల్లి : కృష్ణా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ.. చల్లపల్లి తాసిల్దార్ డి. వనజాక్షిని గురువారం సన్మానించారు. మచిలీపట్నం జిల్లా పరిషత్ సమావేశం మందిరంలో జరిగిన కష్ణాజిల్లా రెడ్ క్రాస్ వార్షిక సాధారణ సమావేశంలో రెడ్ క్రాస్ సొసైటీ నిధుల సేకరణకు సహకారం అందించిన చల్లపల్లి తాసిల్దార్ ను సన్మానించి దీపిక అందజేశారు. రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖకు నిధులు సేకరించి విశేష సహకారం అందించిన చల్లపల్లికి చెందిన తూము వెంకటేశ్వరరావును కూడా సొసైటీ సభ్యులు అభినందించారు.


తహశీల్దార్‌తో మాట్లాడుతున్న కైలే అనిల్‌కుమార్

రైతులకు యూరియా అందించాలని వినతి

ప్రజాశక్తి-పమిడిముక్కల : రైతులకు యూరియా అందించడంలో కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందిందని పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. రైతులకు యూరియా అందించాలని కోరుతూ గురువారం పమిడిముక్కల నితాసిల్దార్ నవీన్‌కుమార్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుకాలం కష్టపడి పంట పండించే రైతుకు ఎరువులు కొరతను సష్టించి బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారన్నారు. కోపరేటివ్ బ్యాంకులో చెప్పిన వారికి ఎరువులు అందజేస్తు న్నారని, కౌలు రైతులకు ఎరువుల అందించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ మండల అధ్యక్షుడు ఎలమంచిలి గణేష్ , కోలవెన్ను పద్మ, కొడాలి రాంబాబు, కనుమూరు వెంకటేశ్వరరావు, కోకిలి గడ్డ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

త్వరలో రోడ్డు పనులు ప్రారంభం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొడాలి సురేష్ అధ్యక్షతన బుధవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. గుడ్లవల్లేరు నుంచి ముదినేపల్లి రోడ్డు పనులకు ప్రభుత్వం రూ2.50 కోట్లను కేటాయించింది. ఆ రోడ్డు పనులను వచ్చే నెల మూడో 3వ తేదీ నుంచి ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ యా ర్డ్ చైర్మన్ పొట్లూరి రవికుమార్, ఎంపీడీవో మహమ్మద్ ఇమ్రాన్, తహసీల్దార్ బి.లోకరాజు, డిప్యూటీ ఎంపీడీవో ఎ జే యల్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



ఆటో కార్మికులకు వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : పెంచిన ఆర్టీవో చలానా చార్జీలను వెంటనే తగ్గించాలని, జీవో నెంబర్ 21 వెంటనే ఉపసంహరించాలని సిఐటియు జిల్లా కోశాధికారి బూరసుబ్రహ్మణ్యం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మచిలీపట్నం మండలం లోని మంగినపూడి సెంటర్ లో శ్రీ వాకాలమ్మ తల్లి ఆటో వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం సంఘం నూతనంగా ఏర్పాటు చేసుకుని, సెంటర్లో ఏర్పాటు చేసిన ఈ జెండాని యూనియన్ మాజీ అధ్యక్షులు రామిశెట్టి బోసు ఎగరవేశారు. అనంతరం నిర్వహించిన సభలో సుబ్రమణ్యం మాట్లాడుతూ మండల కేంద్రాలలో ఆటో, ట్యాక్సీ క్యాబ్ ,లారీ, క్రేన్ భారీ వాహనాలకు నిలువ స్థలాలను స్టాండ్లను ప్రభుత్వం కేటాయించాలని, ఆటో టాక్సీ లారీ తదితర రవాణా రంగా కార్మికులందరికీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, సంక్షేమ బోర్డు ద్వారా కార్మికుల గుర్తింపు కార్డులు ఇచ్చి వాహన కొనుగోలుకు బ్యాంకుల రుణాలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తాళ్లపాలెం మాజీ సర్పంచ్, యూనియన్ మాజీ వ్యవస్థాపక అధ్యక్షులు వాలిశెట్టి రవిశంకర్, తాళ్లపాలెం టిడిపి ఇన్చార్జి నాగరాజు, సిఐటియు మండల కన్వీనర్, యూనియన్ గౌరవ అధ్యక్షులు సిహెచ్. జయరావు, రామిశెట్టి రోహిణి వికర్తన్ యూనియన్ ఉపాధ్యక్షులు సిరివెళ్ల వెంకట వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి గుడిసె రాజు పాల్గొన్నారు.

ప్రజల హక్కులు హరిస్తున్న బిజెపి

ప్రజాశక్తి-ఉయ్యూరు : మతసామరస్యం స్వేచ్ఛ సమానత్వం సార్వభౌమత్వం లౌకికవాదం భారత రాజ్యాంగంలో పొందుపరచి ఉన్నప్పటికీ బిజెపి ప్రభుత్వం గతంలో విధించిన ఎమర్జెన్సీని తలపిస్తూ హక్కులను హరిస్తుందని మచిలీపట్నం డివిజన్ ఎల్ఐసి ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి టి కిషోర్ కుమార్ అన్నారు. గురువారం ఉయ్యూరు శ్రామిక భవనంలో ఏర్పాటు చేసిన 'నాడు నేడు' అనే అంశంపై యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో స్టడీ సర్కిల్ జరిగింది. 1975 జూన్ 25న ఆనాటి ఇందిరా ప్రభుత్వం ఎమర్జెన్సీ అమలు చేస్తే నేడు మోడీ ప్రభుత్వం అదే విధంగా ప్రాథమిక హక్కులను కాలరాస్తూ నియంత పోకడలను అనుసరిస్తుందని ఆయన అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వానికి మూడవసారి 400పైన సీట్లు గెలిచినట్లయితే భారత రాజ్యాంగాన్ని మార్చడానికి మూకుమ్మడిగా ప్రయత్నాలు జరిగేవని ఆయన అన్నారు. రాజ్యాంగం తూట్లు పడే విధంగా ప్రస్తుత పరిస్థితుల్లో కూడా అవలంబిస్తున్నారని కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను అమల్లోకి తెచ్చిందని కోడ్ ల కార్మికులపై నిర్బంధాలు ఏర్పడతాయని హక్కులు కోల్పోతారని ఆయన తెలిపారు. ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న ప్రభుత్వాలపై ప్రజల్లో చైతన్యం కలిగించి పోరాట స్ఫూర్తిని నింపాలని కిషోర్ కుమార్ ఆకాంక్షించారు. యూటీఎఫ్ జిల్లా నాయ కులు పివి రమణ, మండల నాయకులు లక్ష్మణరావు, సీనియర్ సిపిఎం నాయకులు అన్నే సుబ్బారావు, కే. శివ నాగేంద్రం, బి రాజేష్, బి కీర్తి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కిషోర్ కుమార్


వరదను పరిశీలిస్తున్న నాయకులు

పాత ఎడ్లలంకకు వరద

- పరిశీలించిన నాయకులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : ప్రకాశం బ్యారేజీ నుండి కృష్ణా నదికి 2 లక్షల 54 వేల క్యూసెక్కుల వరద నీటిని విడుదల చేయడంతో కృష్ణా నదికి వరద పోటెత్తింది. దీనితో కృష్ణా నది గర్భంలో ఉన్న పాత ఎడ్లలంక గ్రామాన్ని వరద చుట్టుముట్టగా గురువారం సాయంత్రం టిడిపి పార్టీ సీనియర్ నాయకులు బో బ్బా గోవర్ధన్, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు నేతత్వంలో ఎడ్లలంక గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గడచిన అయిదేళ్లగా గ్రామం పూర్తిగా వరద కోతకు గురై పలు గృహాలు నదిలో కలిసిపోయాయని ఆందోళన వ్యక్తం చేయగా ఈ సమస్యకు శాశ్వతమైన పరిష్కారం కోసం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని తమ కూటమీ ప్రభుత్వం ఇప్పటికే అధ్యయనం చేసిందని అన్నారు. రాబోయే కాలంలో నది కోత సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని భరోసా ఇచ్చారు. గ్రామ మాజీ సర్పంచ్ పీత వెంకటేశ్వరరావు, పర్చూరీ దుర్గాప్రసాద్, బండే రాఘవ, కనగాల సత్యంబాబు, కొల్లూరి వాసు పాల్గొన్నారు

ఆధునిక సాహిత్యంపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగాధిపతి డి భాగ్యవేణి ఆధ్వర్యంలో 'ఆధునిక సాహిత్యం' అనే అంశంపై అతిథి ఉపన్యాసం ఏర్పాటు చేశారు. గురువారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఉమారాణి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి విజయవాడ ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకులు డాక్టర్ కె వి శాంతకుమారి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రాచీన సాహిత్యానికి ఆధునిక సాహిత్యానికి ఉన్న తేడాలను గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి నాగార్జున, వివిధ కళాశాలల ప్రధానా చార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు

రాజీవ్ సెంటరుకు నూతన శోభ

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ప్రధాన సెంటర్ గా ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహ ప్రాంతం నూతన శోభ సంతరించుకుంది. వచ్చే నెల నాలుగో తేదీన ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి మండలి వెంకటకృష్ణారావు శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని పక్కనే ఉన్న కేఈబీ కెనాల్‌లో ఏర్పాటుచేసిన ఏసుక్రీస్తు, గౌతమ బుద్ధుడు, మహాత్మా గాంధీ నిలువెత్తు విగ్రహాలకు పెయింటింగ్ వేయించారు. వాటితో పాటు పక్కనే చెడు వినకు చెడు కనకు చెడు మాట్లాడకు అని మూడు కోతుల విగ్రహాలకు కూడా పెయింటింగ్ వేయించారు. వంతెనకు కూడా రంగుల అద్దాలు అదేవిధంగా ఆ ప్రాంతంలోనే ఏర్పాటుచేసిన మండలి వెంకట కృష్ణారావు విగ్రహాన్ని కూడా ఆకర్షణీయంగా తీర్చిదిద్దటంతో ఆ ప్రాంతం మొత్తాన్ని సుందరీకరించడంతో ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటుంది.

గర్భిణులకు పోషకాహార కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం : రోటరీ క్లబ్ ఆఫ్ గన్నవరం ఆధ్వర్యంలో గురువారం గన్నవరం మండల పరిషత్ కార్యాలయ సముదాయంలో గల మాతా శిశు సమగ్రాభివృద్ధి కేంద్ర కార్యాల యంలో 20 మంది గర్భిణీలకు పోషకాహార కిట్లను అందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ గన్నవరం అధ్యక్షులు రొటేరియన్ జి వి రవిబాబు, సెక్రటరీ రొటేరియన్ కె నాగరాజు, సీనియర్ రొటేరియన్స్ బాబురావు , నర్రా సీతారా మారావు , గన్నె వెంకట్రావు, స్త్రీ శిశు సంక్షేమ అధికారినీ మంగా దేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భిణీలు ఆచరించవలసిన, తీసుకోవాల్సిన ఆహారపు జాగ్రత్తలను అధికారిని మంగాదేవి తెలియజేశారు.

జిఒ 137 రద్దు చేయాలని

6న పాత బస్టాండ్ వద్ద మహాధర్నా

- పౌర వేదిక రౌండ్‌టేబుల్ నిర్ణయం
- ఉధృతంగా దశలవారీగా పోరాటాలకు కమిటీ ఏర్పాటు
- కన్వీనర్‌గా ఐలు నేత సుంకర ఎన్నిక



ప్రజాశక్తి-విజయవాడ: ఆర్‌టిసి స్థలాలను లూలూ బహుళజాతి కంపెనీకి 99 ఏళ్ల పాటు లీజుకు కట్టబెడుతూ ప్రభుత్వం జారీ చేసిన జిఒ 137ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 6న మహాధర్నా నిర్వహించాలని పౌర వేదిక రౌండ్‌టేబుల్ సమావేశం నిర్ణయించింది. ఆర్‌టిసి స్థలాలను కాపాడుకోవాలని, చిరు, మధ్య తరగతి వ్యాపారుల మనుగడ, పరిరక్షణకు ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని తీర్మానించింది. విజయవాడ పాత బస్టాండ్ స్థలాన్ని లూలూ కంపెనీకి కట్టబెట్టడాన్ని వ్యతిరేకిస్తూ పౌర వేధిక ఆధ్వర్యాన గురువారం నగరంలోని బాలోత్సవ్ భవన్‌లో రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. టాక్స్‌పేయర్స్ అసోసియేషన్ నగర కార్యదర్శి ఎంవి.ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రూ.400 కోట్ల విలువైన నాలుగున్నర ఎకరాల పాత బస్టాండ్ స్థలాన్ని లూలూ బహుళజాతి కంపెనీకి కట్టబెట్టవద్దని, 137 జీఓను రద్దు చేయాలని కోరుతూ 'ఆర్‌టిసి ఆస్తుల పరిరక్షణా కమిటీ' ఆధ్వర్యంలో సంస్థ యాజమాన్యానికి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వినతిపత్రాలు ఇవ్వాలని నిర్ణయించింది. ముందుగా సమావేశంలో "ఆర్‌టిసి ఆస్తుల పరిరక్షణా కమిటీ"ని ఎన్నుకున్నారు. కమిటీ కన్వీనర్‌గా ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు సుంకర రాజేంద్రప్రసాద్ (ఎస్‌ఆర్‌పి) పేరును పౌరసంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు దోనేపూడి కాశీనాధ్ ప్రతిపాదించగా, ఏకగ్రీవంగా ఆమోదించింది.

ప్రజా, న్యాయ పోరాటాలు అవసరం
మాజీ మంత్రి, రైతు సంఘాల సమన్వయ సమితి రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు



రౌండ్‌టేబుల్ సమావేశంలో మాజీ మంత్రి, రైతు సంఘాల సమన్వయ సమితి రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ వందల కోట్ల విలువైన 4.5 ఎకరాల విజయవాడ పాత బస్టాండ్ స్థలాన్ని, అలాగే విశాఖలో 14 ఎకరాల ఆర్‌టిసి స్థలాలను విదేశీ బహుళజాతి కంపెనీ లూలూకు అత్యంత కారు చౌకగా ధారాదత్తం చేస్తూ కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ 137ను రద్దు చేసే వరకూ ఓవైపు ప్రజాపోరాటం, మరోవైపు న్యాయపోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజోపయోగ ప్రభుత్వ స్థలాలను ప్రైవేటు సంస్థలకు, కంపెనీలకు ఇవ్వకూడదని, ఒక వేళ ఇచ్చినా మార్కెట్ విలువకు ఇవ్వాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2012లో తీసుకొచ్చిన 'ల్యాండ్ ఎలాట్‌మెంట్ యాక్ట్' స్పష్టం చేస్తున్నా చట్ట విరుద్ధంగా, అడ్డగోలుగా కార్పొరేట్ కంపెనీలకు కూటమి ప్రభుత్వం కట్టబెట్టడం ఆందోళన కలిగిస్తోందన్నారు.

ప్రభుత్వ స్థలాలను ప్రైవేటుకు ఇవ్వొద్దు
మాజీ మేయర్ జంధ్యాల శంకర్



మాజీ మేయర్ డాక్టర్ జంధ్యాల శంకర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, ప్రజాసంక్షేమాన్ని విస్మరిస్తూ డబ్బు వస్తుందనే దురాశతో ఎంతో విలువైన ఆర్‌టిసి, ఇతర ప్రభుత్వ స్థలాలను ప్రైవేటు కంపెనీలకు ఇవ్వరాదన్నారు. ఇలాగే స్థలాలను పందారం చేసుకుంటూ పోతే, నగరాలు, పట్టణాల్లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.

పోరాటంలో న్యాయపరమైన సహకారం అందిస్తాం
ఐలు జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు సుంకర రాజేంద్ర ప్రసాద్



ఐలు జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు సుంకర రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ప్రజాభి ప్రాయానికి విరుద్ధంగా ఆర్‌టిసి స్థలాలతో పాటు రాష్ట్రంలోని లక్షలాది ఎకరాల పంట భూములను కార్పొరేట్, బడా కంపెనీలకు కూటమి ప్రభుత్వం కట్టబెట్టడానికి వ్యతిరేకంగా న్యాయపోరాటం, ప్రజాపోరాటం చేయాల్సి ఉందన్నారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు జరిగే పోరాటంలో న్యాయపరమైన అంశాలకు సంబంధించి ఐలు సహకారం అన్ని విధాలుగా ఉంటుందన్నారు.

పోరాటాల ఫలితంగా చెత్త పన్ను రద్దయింది
పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ సిహెచ్.బాబూరావు



పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ చిగురుపాటి బాబూరావు మాట్లాడుతూ విజయవాడతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు, వామపక్షాలు, ఇతర ప్రజాసంఘాలు చేసిన పోరాటాల ఫలితంగా కూటమి ప్రభుత్వం చెత్త పన్నును ఉపసంహరించుకోక తప్పలేదని గుర్తుచేశారు. అలాగే విలువైన పాత బస్టాండ్ స్థలం పరిరక్షణకు 137 జీఓ రద్దు చేసే వరకూ ఐక్యవేదిక రాజీలేని పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

అన్ని యూనియన్లతో కలిసి రాజీలేని పోరాటం
ఆర్‌టిసి ఇయు నాయకులు దామోదర్



ఆర్‌టిసి ఎంప్లాయీస్ యూనియన్ (ఇయు) నాయకులు దామోదర్ మాట్లాడుతూ ఆర్‌టిసి ఆస్తులు, ప్రజారవాణా వ్యవస్థ పరిరక్షణకు ఎంతటి త్యాగానికైనా సిద్ధమేనన్నారు. సంస్థలోని అన్ని యూనియన్లను ఏకం చేసి, జీఓ నెంబర్ 137ను రద్దు చేసే వరకు రాజీలేనిపోరాటం చేస్తామని చెప్పారు.

ఆర్‌టిసి ప్రైవేటీకరణలో భాగమే స్థలాల అప్పగింత
ఆర్‌టిసి ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సుందరయ్య



ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సుందరయ్య మాట్లాడుతూ ఆర్‌టిసి ప్రైవేటీకరణలో భాగంగానే లూలూ కంపెనీకి పాత బస్టాండ్ స్థలంతో పాటు విద్యాధరపురం, గవర్నరుపేట-2 డిపోల స్థలాలను ప్రభుత్వం కట్టబెడుతోందన్నారు. దీనిని అడ్డుకునేందుకు ఐక్యవేదిక నిర్వహించే ఉద్యమాల్లో తామూ భాగస్వామ్యం అవుతామని స్పష్టం చేశారు.

ప్రతి మంత్రివర్గ సమావేశంలోనూ భూపందారమే
జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి



జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భూపందారం చేయకుండా ఏ మంత్రివర్గ సమావేశం జరగలేదన్నారు. ఆర్‌టిసి స్థలాల అమ్మకాల్లో పెద్దఎత్తున అవినీతి అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు.

చిరు, మధ్య తరగతి వ్యాపారాలకు తీవ్ర నష్టం
ఛాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు కొనకళ్ల విద్యాధరరావు




ఛాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు కొనకళ్ల విద్యాధరరావు మాట్లాడుతూ లూలూ కంపెనీ ఏర్పాటు చేస్తే ఆర్‌టిసితోపాటు చిరు, మధ్యతరగతి వ్యాపారాలు తీవ్రంగా దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తంచేశారు. ప్రభుత్వ చర్యకు వ్యతిరేకంగా ఐక్యవేదిక నిర్వహించే పోరాటాల్లో తామూ భాగస్వామ్యం అవుతామన్నారు. హోటల్స్ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు వెంకటేశ్వరరెడ్డి, రైతు సంఘం రాష్ట్ర నాయకులు వై.కేశవరావు, రైతు ప్రముఖులు అక్కినేని భవానీ ప్రసాద్ (రైతు ప్రముఖులు), ఐలు జిల్లా కార్యదర్శి సంపర శ్రీనివాస్, ఆర్‌టిసి పెన్షనర్స్ అసోసియేషన్ మురహరి, టాక్స్ పేయర్స్ అసోసియేషన్ నగర కార్యదర్శి వి.సాంబిరెడ్డి, నాయకులు భవానీప్రసాద్, అమరావతి రైతు నాయకులు తిరుపతిరావు తదితరులు మాట్లాడుతూ పౌర వేదిక నిర్వహించే ఉద్యమాల్లో భాగస్వాములవుతామని చెప్పారు. ఈసమావేశంలో సామాజిక కార్యకర్త జి.ధన శేఖర్, న్యాయవాది ముత్తం శెట్టి ప్రసాద్ బాబు, సిఐటియు నాయకులు బి.రమణ, కె.దుర్గారావు, ఇవి.నారాయణ, కార్పొరేటర్ బోయి సత్యబాబు, యువజన సంఘం నాయకులు పి.కృష్ణ, జెవివి నాయకులు మురళీ, పలు అసోసియేషన్లు, సంఘాల నేతలు పాల్గొన్నారు. పౌర వేదిక నాయకులు యార్లగడ్డ రమేష్ స్వాగతం పలికారు.

జాతీయ స్థాయి పోటీల్లో అభిషేక్ ప్రతిభ



ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: నేషనల్ స్పోర్ట్స్ మీట్‌లో నగరంలోని కేంద్రీయ విద్యాలయ విద్యార్థి అభిషేక్ రైఫిల్ షూటింగ్‌లో కాంస్య పతకం సాధించాడని స్కూల్ ప్రిన్సిపాల్ ఆదిశేషశర్మ తెలిపారు. గురువారం నగరంలోని పాఠశాలలో అభిషేక్‌కు అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ నెల 21 నుండి 25 వ తేదీ వరకు లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ పంజాబ్‌లో నేషనల్ స్పోర్ట్స్ మీట్ జరిగిందన్నారు. ఇందులో పది మీటర్ల పీస్ సైట్ ఎయిర్ రైఫిల్ షూటింగ్ అండర్-17 బాలుర విభాగంలో అభిషేక్ కాంస్య పతకం సాధించాడని అన్నారు.

సుజాత, నాగమల్లేశ్వరరావులకు సత్కారం



ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని గర్ల్స్ హైస్కూల్ ఉపాధ్యాయురాలు ఆలూరి సుజాత, మండలంలోని చిల్లకల్లు జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయులు నాగమల్లేశ్వరరావు ఉద్యోగ విరమణ కార్యక్రమంలో గురువారం శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల పాటు విద్యారంగంలో అహర్నిశలు శ్రమించిన ఉపాధ్యాయుల కృషి మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో 22వ వార్డు కౌన్సిలర్ గొట్టే నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం నాయకులపై కేసు కొట్టివేత

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: కరోనా సమయంలో సిపిఎం నాయకులపై పెట్టిన అక్రమ కేసులను కొట్టు వేసినట్లు సిపిఎం కార్పొరేటర్ బోయి సత్యబాబు తెలిపారు. 2019-20లో కరోనాలో కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవాలని, పెంచిన కరెంటు ఛార్జీలు తగ్గించాలని సచివాలయాల వద్ద వినతి పత్రాలు ఇచ్చే ప్రక్రియలో 49వ డివిజన్ టైలర్‌పేట జోడు బొమ్మలు వద్ద ఉన్న సచివాలయాల వద్ద జరిగిన కార్యక్రమంలో సిపిఎం పశ్చిమ నగర్ కమిటీ కార్యదర్శి బోయి సత్యబాబు, 49వ డివిజన్ కార్యదర్శి గుండ్లతోటి బాలదుర్గారావు, చిన్న గురప్ప. నగర కమిటీ సభ్యులు పాలిసెట్టి రాజు తదితరులపై అప్పటి వైసిపి ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను గురువారం కోర్టు కొట్టివేసింది.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: మండలంలోని కేతనకొండ రైతు సేవ కేంద్రం వద్ద మండల విఏఏ, విహెచ్ఏలకు ప్రకృతి వ్యవసాయంపై మూడో రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గురువారం టిఎల్ అరుణ ప్రకృతి వ్యవసాయం అవశ్యకత గురించి, రైతు సేవ కేంద్రం ద్వారా ముందుకు తీసుకువెళ్లే విధానం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

నేటి నుంచి అత్యాధునిక నెఫ్రాలజీ చికిత్సలపై సదస్సు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

మూత్రపిండాల వ్యాధులకు సంబంధించిన అత్యాధునిక వైద్య చికిత్సల గురించి చర్చించేందుకు నగరంలోని ఎస్ఎస్ కన్వెన్షన్ వేదిక కానుంది. ఇండియన్ నెఫ్రాలజీ సొసైటీ సదరన్ చాప్టర్ 44వ వార్షిక సదస్సు శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు ప్రఖ్యాత నెఫ్రాలజిస్టు డాక్టర్ నలమాటి అమ్మన్న తెలిపారు. సదస్సుకు సంబంధించిన బ్రోచర్లను ఆయన ఆవిష్కరించారు. సూర్యారావుపేటలో గురువారం జరిగిన కార్యక్రమంలో డాక్టర్ అమ్మన్న మాట్లాడుతూ.. శుక్రవారం సాయంత్రం జరిగే ప్రారంభోత్సవ వేడుకలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి. చంద్రశేఖర్, ఏపీ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ డి. శ్రీహరి రావు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలకు చెందిన దాదాపు 600 మంది ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరవుతారని వెల్లడించారు. అత్యాధునిక నెఫ్రాలజీ చికిత్సలు, ఆధునిక ఔషధాలు, నవీన ఆవిష్కరణ గురించి



చర్చించేందుకు ఈ సదస్సు వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. నెఫ్రాలజీ వైద్య విభాగానికి సంబంధించి విజ్ఞాన సర్వస్వంగా ఈ సదస్సుకు రూపకల్పన చేసినట్లు తెలిపారు. వివిధ అంశాలపై నిపుణుల ప్రసంగాలు, ఆధునిక చికిత్సా విధానాలపై విశ్లేషణలు, చికిత్సల్లో ఎదురయ్యే సంక్లిష్టతలపై సదస్సులో చర్చా కార్యక్రమాలు జరుగుతాయని డాక్టర్ అమ్మన్న వివరించారు. దక్షిణ భారతదేశంలోని నెఫ్రాలజిస్టులకు, యువ వైద్య నిపుణులకు తమ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి ఈ సదస్సు గొప్ప అవకాశం అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాధిక, డాక్టర్ శిరీష తదితరులు పాల్గొన్నారు.